1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 12 ఏప్రిల్ 2023

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం
- హెూం మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని, బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ అన్నారు. మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఖజా ఆరిఫ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఎక్కడా లేవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మూడోసారి అతనిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిద్దిపేట కమిషనర్ శ్వేత ఏసీపీ సతీష్ మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం గౌడ్ మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మద్దూరు దూల్మిట్ట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ మంద యాదగిరి చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి సర్పంచ్ జనార్దన్ రెడ్డి మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి షకిల్ అహ్మద్ ఉప సర్పంచ్ ఎండి ఆరిఫ్ బిఆర్ఎస్ నాయకులు తాజ్ మహమ్మద్ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ- గజ్వేల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో పాత మదీనా మజీద్‌లో



ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, జడ్పిటిసి మల్లేశం, బి ఆర్ ఎస్ పార్టీ గాడి పల్లి అనూప్, సుభాష్ చంద్రబోస్, జాఫర్ ఖాన్, రామచంద్ర చారి, నర్సింగరావు, శ్రీనివాస్, ఇక్బాల్, రియాజ్, కాసిం, జలాల్, భాష తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్: రంజాన్ సందర్భంగా సోమవారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు నర్ర రాజేందర్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు అహ్మద్ ,నర్ర సత్యం, స్వామి తదితరులు పాల్గొన్నారు.



రెండో రోజు కొనసాగిన ఇసుక కార్మికుల నిరసన

- కార్మికుల కూలి పెంచే వరకు పోరాటం
- ఇసుక లోడింగ్‌కు జేసీబీ మిషన్ బంద్ చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఇసుక లోడింగ్, అన్ లోడింగ్ కార్మికులకు కూలి రేటు పెంచాలని, ఇందుకుకోసం వాడుతున్న జేసీబీ మిషన్లు వెంటనే బంద్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఇసుక లోడింగ్, అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణం లోని నరసాపూర్ చౌరస్తాలో మంగళవారం ఇసుక కార్మికులు రెండో రోజూ సమ్మె నిర్వహించారు. ఇసుక వ్యాపారులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రవికుమార్ డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాల క్రితం టన్నుకు అరవై రూపాయల చొప్పున కూలి ఉండాలని నిర్ణయించారు కానీ పెరుగుతున్న నిత్యవసరకులతో పోలిస్తే తమ కూలి సరిపోడం లేదని అందుకు టన్నుకు వంద రూపాయలు చొప్పున పెంచాల్సి ఉందన్నారు. అలాగే తమ తమ పనులకు వాటకం కలిగించే విధంగా కొంతమంది యజమానులు జెసిపి మిషన్లు తెచ్చి ఇసుక లోడింగ్ అన్లోడింగ్ చేస్తున్నారని, దాని ద్వారా తమ ఉపాధి పోతుందని వారన్నారు. ఇప్పటికైనా ఇసుక వ్యాపారులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, వెంకన్న, చంద్రకళ, సుజాత, లక్ష్మి, కనకయ్య, నరసింహులు, చిరంజీవి, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు దవాఖానలతో భరోసా

- ఆరోగ్య మహిళా దవఖానాలు.. త్వరలో క్యాత్‌లాక్ సేవలు
- సీపీఆర్‌పై అందరికీ అవగాహనుండాలి
- ఉచితంగా బీపీ, సుగర్ పరీక్షలు, మందులు
- అదనపు భారమైనా యాసంగిలో కరెంటిచ్చాం
- ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు
- రూ.30 వేల కోట్ల నిధులివ్వాలని తీర్మానం
- జెడ్పీ సమావేశంలో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానాకు అన్న ఒకనాటి పరిస్థితి మారిపోయిందని, తెలంగాణ వచ్చాక సర్కార్ దవాఖానాలతో ప్రజలకు భరోసా కల్గిందని, ప్రభుత్వ ఆస్పత్రులు, పడకల సంఖ్య, డాక్టర్లు, అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సేవలను పెంచడం వల్ల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యం, పౌరసరఫరాలు, పశువైద్యం, వ్యవసాయం, ఉద్యానవనం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ శాఖలపై సమీక్షించారు. ముందుగా వైద్యఆరోగ్య శాఖపై చర్చించారు. ఆస్పత్రుల పనితీరు గురించి మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 85 శాతం ప్రసవాలు జరగడం అభినందనీయ మన్నారు. రోజుకు 4 వేల మంది గుండెపోటుతో మరణిస్తున్నందున ప్రతి ఒక్కరూ సీపీఆర్ పట్ల అవగహన కల్గి ఉండాలన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి సంగారెడ్డిలో 650, పటాన్‌చెరులో 300, నారాయణఖేడ్, జహీరాబాద్‌లో 150, ఆందోల్ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు అందుబాటులోకి తెచ్చామన్నారు. కంటివెలుగు కార్యక్రమం, ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరును ప్రజా ప్రతినిధులు నిత్యం పరిశీలించాలని సూచించారు. 930 మంది వైద్యుల పోస్టుల్ని భర్తీ చేశామని, త్వరలోనే నర్సు పోస్టులన్నీ భర్తీ చేస్తామన్నారు. 108 అంబులెన్స్‌లకు 200 కొత్త వాహనాల్ని సమకూర్చుతున్నామన్నారు. ప్రతి ఏఎన్ఎం సబ్‌సెంటర్‌కు స్వంత భవనం మంజూరు చేశామన్నారు. న్యూట్రీషన్ కిట్స్ పథకాన్ని సంగారెడ్డి జిల్లాలోనూ అమలు చేస్తామన్నారు. బీపీ, సుగర్ పరీక్షలు చేసి ఉచితంగా ఎన్‌డీసీ కిట్స్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆరోగ్య మహిళ కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బంది, డాక్టర్లతో ప్రత్యేక ఆస్పత్రులను ఝరాసంఘం, బిలాల్‌పూర్, జిన్నారం, ఆర్‌సీపురంలో ఏర్పాటు చేశామని, త్వరలోనే సంగారెడ్డి, ఆందోల్‌లోనూ పెట్టాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. కొత్తగా నియమించిన డాక్టర్లు ప్రయివేట్ ప్రాక్టీస్ చేయడం నిషేదమని చట్టం తెచ్చామన్నారు. జిల్లాలో ఎవరైనా లైసెన్స్ లేకుంఆ వైద్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పుల్కల్ ఎంపీపీ మాట్లాడుతూ ఒవరీస్‌తో బాధపడే పేషెంట్లకు వైద్యం అందించడంలో నిర్లక్షం కొనసాగుతుందని మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే చర్యలు తీసుకోవాలని సూపరిండెండెంట్‌ను ఆదేశించారు. కొండాపూర్ ఎంపీపీ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ ఆస్పత్రి భవనం మంజూరు చేయాలని కోరగా మంత్రి నిధులిస్తామని చెప్పారు. మారెపల్లి, అనంతసాగర్ జీపీ భవనాల కోసం అదనపు నిధులివ్వాలని కోరారు. పశువుల డాక్టర్ ప్రయివేట్ క్లీనిక్ పెట్టి రైతులకు అందుబాటులో ఉండడంలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, సివిల్‌సప్లయిపై చర్చ జరిగింది. జిల్లాలో వడగండ్ల వానతో ఏర్పడిన పంట నష్టానికి ఎకరాకు రూ.10వేల సాయం ఇస్తామని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. సిర్గాపూర్ జెడ్పీటీసీ రాఘవరెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో రైతులకు క్లారిటీ వచ్చే విధంగా సమాచారం ఇస్తే బాగుంటుందని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకే పని కల్పించాలని, ఎండల తీవ్రత ఉన్నందున మధ్యాహ్నం పూట పనిచేయించవద్దని అధికారులకు సూచించారు. గుమ్మడిదల ఎంపీపీ ప్రవీణ, జెడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్ని కాపాలని కోరారు. 216 సర్వే నెంబర్ అన్నారం గ్రామంలో సర్వే చేసిన అధికారులు పొజీషన్ చూపలేదన్నారు. 143 సర్వే నెంబర్‌లో తన కూతురు 4 ఎకరాల భూమిని కొనుగోలు చేస్తే 9 ఎకరాలు చేర్చారని దీనిని మార్పు చేయాలని కోరినా చేయట్లేదని వైస్ చైర్మన్ ప్రభాకర్ మంత్రి దృష్టికి తెచ్చారు. రాయిని చెర్వులో కట్టిన గోడను తొలగి ంచాని కోరారు. నాగిల్‌దిద్ద జెడ్పీటీసీ రాథోడ్ రాజు మాట్లాడుతూ ఎంతో కష్టపడి పనిచేస్తున్న సంగారెడ్డి పట్టణ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలివ్వాలని మంత్రిని కోరారు. కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన భూ సమస్యల్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఆయా శాఖల్లో జరుగుతున్న లోపాల్ని కూడా సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ.30 వేల కోట్ల నిధుల్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ప్రారంభంలో సీపీఆర్‌పై సభ్యులందరికీ అవగహన కల్పించారు. జ్యోతిరావుపూలెకు నివాళులు అర్పించారు. ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, మాణిక్యరావు, చంటిక్రాంతికిరణ్, ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పీటీసీలు నర్సింహ్మారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి

సంగారెడ్డి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి హరీశ్‌రావు పాల్గొన్నారు. ముందుగా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెడ్పీ సమావేశంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం సంయుక్త ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించారు. నల్సబ్‌గడ్డలో బస్తీ దవాఖానాను ప్రారంభించారు. బిల్డింగ్ వర్కర్ల భవనానికి శంకుస్థాపన చేశారు. సాయంత్రం ముస్లిం మైనార్టీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో పాల్గొన్నారు. షాదీఖాన, ఖబరస్తాన్‌కు నిధులిస్తామని ప్రకటించారు. పోలీస్ కన్వెన్షన్ హాల్‌కు శంఖుస్థాపన చేశారు. మంత్రి మా ట్లాడుతూ పోలీస్ కుటుంబాల సంక్షేమం కోపం ఉచితంగా ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయిస్తామని ప్రకటించారు. మూడు ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించే కన్వెన్షన్ హాల్ పోలీసులందరికీ ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బీరయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మీ, ఏఎస్పీ ఉషావిశ్వనాథ్, డీఎస్పీ రవిందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





నేడు అందోల్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటన

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రవేశాలు
- ఏర్పాట్లలో నిమగ్నమైన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

అందోలు మండలంలో రాష్ట్ర ఆర్థిక, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ఈ నెల 12న పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చే సేందుకు అధికారుల ఏర్పాట్లే చేశారు. బుధవారం ఉదయం 11 గంటలకు జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ, 11.30 గంటలకు హైవే రోడ్డు నుంచి అందోలు వరకు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన, 11:45 గంటలకు బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నూతన భవనానికి శంఖుస్థాపన, మధ్యాహ్నం 12 గంటలకు జోగిపేటలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణ, 12.10 గంటలకు లక్ష్మీనర్సింహగార్డెన్‌లో మండలం, మున్సిపాలిటీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మం, మధ్యాహ్నం 2 గంటలకు అందోల్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద యోగా సెంటర్‌కు శంకుస్థాపన, 2.30 గంటలకు అందోలు-జోగిపేటలోని డబుల్ బెడ్ రూం ఇళ్ల ప్రారంభోత్సవాలు, 3.15 గంటలకు అందోలులోని బస్తీ దవాఖానా ప్రారంభోత్సవం, 3.30 గంటలకు రూ.2 కోట్లతో టీఎస్‌యుఐడీఎఫ్ నిధులతో మాడ్రన్ దోభీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, 3.45 గంటలకు జోగిపేటలోని క్లాక్ టవర్ పునరుద్దరణ పనులు ప్రారంభం, సాయంత్రం 4 గంటలకు అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.25 కోట్ల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, 4.10 గంటలకు జోగిపేటలోని నేతాజీ పార్కు వద్ద ఓపెన్ జీమ్ ప్రారంభం, 5 గంటలకు పైలాన్ ఎస్‌డీఎఫ్ పనులకు శంఖుస్థాపన, 5.15 గంటలకు ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం, సాయంత్రం 6 గంటలకు జోగిపేటలో ఇఫ్తార్ విందులో పాల్గొంటారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

నేడు డబుల్ ఇండ్లలో ప్రవేశాలు

అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో నిర్మించిన డబుల్ బేడ్ రూమ్ ఇండ్లను బుధవారం మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. మున్సిపాలిటీలోని మూడు చోట్లలో 576 డబుల్ బేడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు. అందోలులోని వడ్డెర కాలనీలో 108 డబుల్ ఇండ్లు, గూడెంలో 216 ఇండ్లు, జోగిపేటలోని మల్లన్న కాలనీ సమీపంలో 252 ఇండ్లను నిర్మించారు. వీటికి సంబంధించి లబ్దిదారులను అధికారులు ఇదివరకే ఎంపిక చేశారు. లబ్దిదారులతో కలిసి మంత్రి హరీష్‌రావు గృహప్రవేశాలను చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.

అభివృద్ధిలో ముందుకెళ్తున్నాం



అందోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో కోట్లాది రూపాయల పనులను చేపడుతున్నాం. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. అందోలును ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం.

– చంటి క్రాంతి కిరణ్, అందోల్

తెలంగాణ దేశానికే ఆదర్శం



సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. దేశంలోని ఏ రాష్ట్రంలోని లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ముందుకు దూసుకెళు న్నది. సీఎం కేసీఆర్ ప్రధానమంత్రి అయితే దేశమంతటా ఈ పథకాలే కొనసాగిస్తారు. రైతుబీమా, రైతుబంధు పథకాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆడపిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటున్నది. ఆసరా పథకంతో వృద్దులకు, వితంతవు, వికలాంగులకు బాసటగా నిలుస్తున్నది.

– మఠం భిక్షపతి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

జ్యోతిబాపూలే జీవితం ఆదర్శం











- రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సంగారెడ్డి

మహాత్మా జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆదర్శాలు, ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని రహదారులు, భవనాల శాఖ కార్యాలయము వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి మంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డా.ఏ.శరత్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మెదక్ టౌన్: మనువాద గులాంగిరీపై పోరాడిన మహాత్ముడు జ్యోతిరావుపూలే అని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు. పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే కులాధిపత్యాన్ని నిర్మూలించడానికి అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన రచించిన 'గులాంగిరీ' పుస్తకం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. జీవితం, సత్య శోధక సమాజ ఉద్యమం ఆయన రచనలూ నేటి కాలంలో మన దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సరైన పరిష్కారాన్ని చూపుతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బి బస్వరాజ్, నాయకులు లచ్చ గౌడ్, మొహిన్, కమల, ప్రవీణ్, జగన్, అజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పూలే జయంతి నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ మహాత్మా పూలే దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో త్యాగం చేశారన్నారు. కుల నిర్మూలన కోసం అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. స్త్రీ విద్య కోసం పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు సింగిరెడ్డి నవీన, బండ కింది అరుణ్ కుమార్, నాయకులు బక్కిలి బాలకిషన్, చింతకింది నవీన్, కొండం సంజీవ్, ఆముదాల రంజిత్ రెడ్డి, వంగ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక: మనువాద గులాంగిరీని రద్దు చేయడానికి ఆధునిక భారత చరిత్రలో తొట్టతొలిగా ఉద్యమించిన మహనీయుడు జ్యోతిబా పూలే అని సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు జి.భాస్కర్ అన్నారు. మంగళవారం జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీఐటియు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివ్వాలర్పించారు. దేశంలో కొనసాగుతున్న మతోన్మాద, ఫాసిస్టు, నియంతృత్వ పార్టీ బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంస్థలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యమత్యంతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, మండల నాయకులు మెరుగు రాజు, మల్లేశం, శ్రీనివాస్, సాజిద్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనుధర్మ పాలన కోసం ప్రయత్నం చేస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య విమర్శించారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సీఐటీయూ కార్యాలయంలో రాణే పరిశ్రమ యూనియన్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాజ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-చేర్యాల : విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలు, వారి అభ్యున్నతి కోసం పూలే కృషి చేశారని అన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి తరతరాలుగా అణచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాను అండగా నిలిచారన్నారు. చదువు ఎంతో అవసరమని పాఠశాలలను స్థాపించి స్త్రీ విద్యని ప్రోత్సహించి వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప ధీరుడు అని అన్నారు.పూలే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు గూడూరు బాలరాజు, ఆకునూరు ఎంపీటీసీ శ్రీధర్ గౌడ్,ఎంపీఓ మహబూబ్ అలీ,కొత్తదొమాట సర్పంచ్ బిక్షపతి, అసిస్టెంట్ ఇంజనీర్ శివ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం స్త్రీల విద్య అభివృద్ధి కోసం మూఢనమ్మకాల రూపకల్పన అవినీతి అన్యాయం నిర్మూలనపై జీవితాంతం పోరాటం చేసిన సంఘ సంస్కర్త భావితరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే అని అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు స్వామి అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో రాయపోల్ మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు రాజు, బాలకృష్ణ, రాంపల్లి స్వామి, నాగరాజు, శివ కుమార్, వినయ్ కుమార్, నర్సింలు, భాను ప్రసాద్, కనకయ్య,, స్వామి, శ్రీనివాస్, బన్నీ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి : అణగారిన ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే అని ఏపీపీ గజ్జల సాయిలు, డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్ని వర్గాల ప్రజలకు చదువు ఎంతగానో ముఖ్యమైందని, విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రహించిన మహెూన్నత మేధావి జ్యోతిబాపూలే అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, ఎంపీడీవో రాజిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు లింగం, కమలాకర్ రెడ్డి, రాధాకృష్ణ పలువురు పాల్గొన్నారు.







నర్సాపూర్ ఎంపీపీగా మళ్లీ బాధ్యతలు చేపట్టిన జ్యోతి సురేష్ నాయక్



నవతెలంగాణ నర్సాపూర్

జ్యోతి సురేష్ నాయక్ తిరిగి మళ్లీ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మార్టిన్ లూథర్ సమక్షంలో ఎంపీపీగాబాధ్యతలు చేపట్టారు. జ్యోతి సురేష్ నాయక్ అహ్మద్ నగర్ ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసిన సమయంలో ఆమె పుట్టిన తేదీని తప్పుడు ధృవపత్రాలు సమర్పించారని ఆరోపిస్తూ చిప్పల్‌తుర్తి ఎంపీటీసీ సంధ్యారాణి, జక్కపల్లి సర్పంచ్ వెంకటలక్ష్మీ లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టి తప్పుడు ధ్రువపత్రాల పెట్టి ఎన్నికల్లో గెలుపొందారని అధికారులు ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో మార్చి 2వ తేదీన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీపీగా ఉన్న జ్యోతి సురేష్ నాయక్‌ను సస్పెండ్ చేశారు. ఈ విషయమై జ్యోతి సురేష్ నాయక్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జ్యోతి సురేష్ నాయక్‌ను తిరిగి మళ్లీ ఎంపీపీగా కొనసాగించాలని స్టే మంజూరు చేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం తిరిగి మళ్లీ ఎంపీపీగా జ్యోతి సురేష్ నాయక్ పదవీ బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు అంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త ఉద్యమం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్: వికలాంగుల పెన్షన్ పెంపు, ఉచిత ప్రయాణ సౌకర్యం, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడం కోసం ప్రత్యేక చట్టం చేయాలనే పలు డిమాండ్‌ల పరిష్కారానికి త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ప్రచార ఉద్యమం ప్రారంభించనున్నట్లు ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు. నారాయణఖేడ్‌లోని అంబేద్కర్ భవన్‌లో మంగళవారం విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏం బస్వరాజు, డివిజన్ కార్యదర్శి బుక్క ఇస్మాయిల్ లతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షల మంది వికలాంగుల జనాభా ఉన్నదని.. 7 రకాల వైకల్యాలు ప్రకారం ప్రభుత్వమే గతంలో ప్రకటించిందన్నారు. కానీ 2016 ఆర్‌పిడి చట్టం 21 రకాల వైకల్యాలు ఉన్నట్లు గుర్తించిందన్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ డిసబుల్డ్ స్టడీస్ ఇండియా రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో 43.02 లక్షల మంది(ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు) ఉన్నారని పేర్కొందన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో వికలాంగుల జనాభా శాతం 12.02 అని.. దేశ సగటు కంటే తెలంగాణలో ఎక్కువ మంది వికలాంగులు ఉన్నారన్నారు. ఇప్పటికీ అయినా రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరవాలన్నారు. వికలాంగుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో వాటా 12.02 శాతానికి పెంచాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల డిమాండ్ల చుట్టూ రాజకీయ పార్టీలు తిరిగే విధంగా బలమైన ఉద్యమం తెలంగాణ రాష్ట్రంలో రావలసిన అవసరం ఉందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మన హక్కులు, సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేష్ల అమలు కోసం పోరాడాలన్నారు. వికలాంగులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం

నవతెలంగాణ-జోగిపేట

రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం అని.. పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదాన్ని మట్టు పెట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ పిలుపునిచ్చారు. మంగళవారం పూలే, అంబేద్కర్ బైక్ యాత్ర అందోల్ నుంచి ప్రారంభమై జోగిపేట్ పట్టణంలోని ఆయా వీధుల మీదుగా తాహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. పూలే, అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం.. మనవాదం నశించాలని, రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వంగా సంస్థలను కాపాడుకుందాం, దళితులపై దాడులు అరికట్టాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పటిష్టంగా అమలు చేయాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరిగాయన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యంత క్రూరంగా దళితులు మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ సంస్థల ప్రైవేటుకరణ విధానాలు సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టుగా మారాయన్నారు. అట్టడుగు వర్గాలకు ఉపయోగపడే గ్రామీణ ఉపాధి



చట్టానికి నిర్వీర్యం చేస్తుందని అన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్, పీఎస్ఎమ్ జిల్లా కార్యదర్శి నాగభూషణం, రైతు సంఘం నాయకులు విట్టల్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు రాజు, గంగారం, వసంత్, కెవిపిఎస్ నాయకులు శ్రీకాంత్, వెండికోల్ కుమార్,కృష్ణ, శ్రీనివాస్ ,బాలరాజు, యాదయ్య, ప్రవీణ్,మహేష్, సుధాకర్,మాణిక్యం,పాండు పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బీఆర్‌ఎస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాలిటీకి చెందిన నేపాల్ వాసి చబ్బిలాల్ గత నాలుగు నెలల క్రితం భవనం పైనుంచి పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆయనకు బీఆర్‌ఎస్ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా మంజూరైంది. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతుడి భార్య శారద దేవికి రెండు లక్షల సభ్యత్వ బీమా చెక్కును మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే వారికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. కష్ట కాలంలో కుటుంబానికి అండగా నిలిచిన నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వి.హనుమంత్ రెడ్డి, స్థానిక నాయకులు ప్రకాష్ రెడ్డి, వెంకటయ్య, నవీన్ రెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-అమీన్‌పూర్



వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని గండిగూడెం గ్రామంలో పిఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవలో పిఎంఆర్ యువసేన మరింత ముందుకు వెళ్లాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు, యువసేన సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అహమ్మద్‌కు మైనార్టీ ఫైనాన్స్ కమిటీ సభ్యుల పరామర్శ

నవతెలంగాణ-జహీరాబాద్



సీనియర్ జర్నలిస్టు అహమ్మద్ తల్లి ఆకస్మిక మృతి బాధాకరమని రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ అన్నారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అహ్మద్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మహ మ్మద్ కుతుబుద్దీన్, జర్నలిస్టులు అశోక్ మహబూబ్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీకి నీరు అందేలా చూడాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గంగ్వార్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక, నర్సరీ మొక్కలు పెంపకాన్ని డీఎల్‌పీఓ రాఘవరావు మంగళవారం పరిశీలించారు. ఎండలు తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నందున.. మొక్కలకు సరిగ్గా నీరు అందుతుందా లేదా అని గ్రామ సర్పంచ్‌ను అడిగి తెలుసుకునారు. మొక్కలు తప్పకుండా నీరు అందించాలని సూచించారు. సీసీ అభివృద్ధి పనులు పూర్తి కాగా పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, సర్పంచ్ జయశ్రీ నిరంజన్ రెడ్డి, ఎంపీఓ సురేష్ ఉన్నారు.

శ్రీకాంత్‌రెడ్డి వ్యాఖ్యలపై కమిషనర్ మండిపాటు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బీజేపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి సోషల్ మీడియా ద్వారా తనపై చేసిన వ్యాఖ్యలపై బొల్లారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ తీవ్రంగా మండిపడ్డారు. తాను మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదని చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. పాలనా పరమైన అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్ష, సమావేశాల్లో పాల్గొనేందుకు మాత్రమే జిల్లా కార్యాలయాలకు వెళ్లి వస్తుంటామన్నారు. వ్యక్తిగత పనులపై సెలవు తీసుకుంటామన్నారు. అయితే శ్రీకాంత్ రెడ్డి ఇప్పటివరకూ మున్సిపల్ కార్యాలయానికి వ్యక్తిగతంగా వచ్చి ఎప్పుడూ ఫిర్యాదు చేసిన సందర్భాలు లేవన్నారు. ఆయన భార్య కౌన్సిలర్‌గా ఉన్నప్పటికీ.. వార్డు సమస్యలు ఎప్పుడూ తన దృష్టికి తీసుకురాలేదన్నారు. సొంత ఎజెండాతో కావాలనే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.

రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-జోగిపేట

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆందోల్ మండల రెడ్డి జేఏసీ సంఘం అధ్యక్షులు నరేందర్ రెడ్డి అన్నారు. రెడ్డి సంఘం రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేటలో మంగళవారం నిర్వహించిన నిరసన దీక్షలో ఆందోల్ రెడ్డి జేఏసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రెడ్డిల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జేఏసీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, భోజ రెడ్డి, చంద్రారెడ్డి, కే. శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నిర్మూలనకే కంటివెలుగు

నవతెలంగాణ-న్యాల్‌కల్



గ్రామాల్లో పూర్తి అంధత్వ నిర్మూలన కోసమే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని కల్బేమల్ సర్పంచ్ మహిపాల్ అన్నారు. వైద్యులు, గ్రామస్తులతో కలిసి పంచాయతీలో మంగళవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరమైన వారికి ఉచితంగా కండ్లద్దాలు కూడా అందజేస్తారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం వైద్యులు శ్రీదేవి, గ్రామ నాయకులు అశోక్ పాటిల్, మారుతి పటేల్, శంకర్, ఆశా, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఉత్సాహంగా ముగిసిన ఎల్లమ్మ నాటకం



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ గ్రామంలో మంగళవారం జరిగిన రేణుక ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్ర నాటకానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి ఆసక్తిగా తిలకించారు. ఎల్లమ్మ పరశురాముడి వేషధారణలు అందరినీ అలరించాయి. కాగా ఈ నాటకం కోసం బీఆర్‌ఎస్ మండల నాయకుడు ముంగి సయ్యద్ షకీల్ తన వంతు సాయంగా రూ.10 ,000 నగదు అందజేశారు. కాగా ఆయన్ను నాటక బృందం శాలువతో సత్కరించింది. తర్వాత మిర్జాపూర్ (ఎన్) గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా యువజన సంఘానికి రూ.4000 నగదు ఇచ్చినట్లు సయ్యద్ షకీల్ చెప్పారు. ఈ నాటక కార్యక్రమంలో గ్రామస్తులు శివ స్వామి, ఈశ్వరప్ప, బద్రు స్వామి, ఖలీల్, బసవరాజు ఉన్నారు.

రైతు సంఘం జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-కొండాపూర్



అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని తెర్పోల్ గ్రామంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే.రాజయ్య ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక రైతాంగ పోరాటాలు చేసి.. రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవడానికి చేసిన పోరాటాల్లో రైతు సంఘం ముందంజలో ఉన్నదన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు లక్షలలో రుణమాఫీ చేయాలని, అలాగే స్వామినాథ్ సిఫార్సుల ప్రకారం పెట్టుబడికి 50శాతం కలిపి మద్దతు ధర ప్రకటించడానికి పోరాటాలు చేస్తామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీ పైన అందించాలని, రైతు సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నదని, రైతులను ఏకతాటిపై తీసుకువచ్చే ప్రయత్నంలో రైతు సంఘం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటేశం, మండల నాయకులు మానయ్య, బాలయ్య, వినోద, శామమ్మ, మానెయ్య, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప గుడి దగ్గర బోర్ వేయడానికి విరాళం



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని మన్నపూర్‌లో బీరప్పల స్వామీ గుడి దగ్గర బోరు వేయించుటకు గాను మన్నపూర్ గ్రామ గొల్ల కురుమ సంఘం సభ్యులు, జహీరాబాద్ మండలానికి చెందిన ఆనెగుంట వాస్తవ్యులు తట్టు విశ్వనాథ్ రూ.65,000ను విరాళంగా ఇచ్చారు. మంగళవారం ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు హుగ్గేల్లి రాములన్న, న్యాల్కల్ జడ్పీటీసీ సభ్యులు భాస్కర్, ఆనెగుంట ఎంపీటీసీ సభ్యులు తట్టు నారాయణ తదితరులతో కలిసి మన్నపూర్ కురుమ సంఘం సభ్యులు గొల్ల చంద్రన్న, గొల్ల దశరత్, గొల్ల వెంకట్, గొల్ల బిచ్చన్న తదితరులకు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు తట్టు విశ్వనాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు కరణ్ రాజ్, మహిపాల్, బీఆర్‌ఎస్ నాయకులు రాజేందర్ రెడ్డి, రాజు జీర్లపల్లి, అంజి పోలీస్, మెటల్ కుంట ఉప సర్పంచ్ వెంకట్ తదితరులున్నారు.

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

గొప్ప సంఘసంస్కర్త, మహిళా సాధికారితకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పూలే ఆలోచనలను, ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు.

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల వారిని చైతన్య పరచడంలో పాటు వెనుకబడిన వర్గాల బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను ప్రోత్సహించిన మహెూన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, జహీరాబాద్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు నారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాములు నేత, జహీరాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బరూర్,దత్తాత్రి ముదిరాజ్, సురేష్, మల్లన్న మున్సిపల్ ఉద్యోగులు లక్ష్మన్,మహేష్, బాబు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి వేర్వేరుగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా నాయకులు మాట్లాడుతూ.. వెనకబడిన బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, మహిళల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి ఆదర్శనీయమన్నారు. పట్టణంలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నో సంవత్సరాల నుండి కోరుతున్న ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని.. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత విగ్రహాన్ని తప్పకుండా ఏర్పాటు చేస్తామని నరోత్తం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, మహ్మద్ యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్య దర్శి రాజు నాయక్,బాల్ రాజ్, మహ్మద్ షరీఫ్,శ్రీకాంత్, మహ్మద్ అనీఫ్, బోయ శివ, చెంగల్ జైపాల్, సంతోష్ రాథోడ్, పాండు, వినోద్ పవార్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి రాం చందర్ మాట్లాడుతూ.. భారతదేశంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చేసిన సేవలు వెలకట్టలేనివి అన్నారు. వారు సమాజంలో మౌలికమైన మార్పు కోసం కృషిచేసిన త్యాగధనులని కొనియాడారు. మహిళలకు చదువుకునే అవకాశంలేని రోజుల్లో తన భార్యకే చదువును నేర్పి.. ఆమెతోనే మహిళల కోసం కళాశాలలు ప్రారంభించిన త్యాగధనుడన్నారు. పూలే ఆశయ సాధన కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. పార్టీ నాయకులు సలీముద్దీన్ బక్కన్న, తుల్జారాం, నరేష్, లక్ష్మణ్, పాహిమ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్‌లు అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మ పూలే దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో త్యాగం చేశారన్నారు. అంతేకాకుండా కుల నిర్మూలన కోసం అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, స్త్రీ విద్య కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఆయా పార్టీల నాయకులు అతిమేల మాణిక్యం, సాయిలు, రమేష్ గౌడ్, కృష్ణ, హనుమంతు, మహబూబ్ ఖాన్, వజీర్ బేగ్, భూమయ్య, మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దామని డీసీసీబీ చైర్మెన్ పట్నం మాణిక్యం అన్నారు. సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. మహిళల అభ్యున్నతి పూలే చేసిన పోరాటం అమోఘమన్నారు.

టీఎస్‌యూటీఎఫ్, పీడీఎస్‌యూ, బీఎస్పీ, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి, పీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వేర్వేరుగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి ముందుకు వెళ్తామని, సామాజిక న్యాయం కాపాడడానికి నిరంతరం పనిచేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. అలాగే సంగారెడ్డి పట్టణంలోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలోనూ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ.ఉపేందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, నాయకులు విజయానంద్, సింహాచలం, ఎం. సుచరిత, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి గంజి హర్షిత్ కోశాధికారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సిద్దార్థ, డివిజన్ నాయకులు సురేష్, శివసాయి, కిరణ్, అక్షిత్, సాయికుమార్ ,శ్రీకాంత్, వరప్రసాద్, వర్షిత్, క్రాంతి, కిరణ్, బీఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్ నిరుడి జగదీశ్వర్, విశిష్ట అతిథిగా జిల్లా అధ్యక్షులు నటరాజ్, జిల్లా ప్రధానకార్యదర్శి మామిడిపల్లి బాలయ్య, జిల్లా మహిళ కన్వీనర్ పల్లవి, జిల్లా కోశాధికారి జనార్దన్, జిల్లా కార్యదర్శులు గంగేరి శ్రీధర్, నడిమింటి దావీదు, సంగారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు పసికే కృష్ణ, కార్యదర్శి మల్లేష్ గౌడ్, ఇమ్రాన్, సీనియర్ నాయకులు మల్లయ్య, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి లు శ్రీకాంత్, పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయివరాల, వీర శైవ లింగాయత్ జిల్లా నాయకులు మల్లి కార్జున్ పాటిల్, తుమ్మల పల్లి పృథ్వీ రాజు, పీఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు పులిమామిడి రాజు ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షులు వరలక్ష్మి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌డెస్క్ : నారాయణఖేడ్ పట్టణంలోని కీర్తిశేషులు కృష్ణారెడ్డి నివాసంలో మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశల కోసం పూలే ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శంకర్ సెట్ కౌన్సిలర్లు, వివేకానంద, హనుమాన్లు, రాజేష్ చౌహన్, సద్దాం, నారాయణఖేడ్ పిఎసిఎస్ చైర్మెన్ శోభ అశోక్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్, ముదిరాజ్, గుండు పటేల్ సర్పంచ్, నర్సప్ప, జ్ఞానేశ్వర్, అర్జున్ మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లోని స్థానిక కేవీపీఎస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతూ... సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, అంటరానితనం, కుల వివక్షతకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. స్త్రీ, పురుష సమాన హక్కులకై, లింగ సమానత్వం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడారన్నారు. తన భార్య మహాత్మా సావిత్రిబాయి పూలే తో కలిసి స్త్రీ విద్యా హక్కుల కోసం ఉద్యమించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలే ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) ఏరియా కన్వీనర్ చిరంజీవి, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు గణపతి, నర్సాపూర్ శంకర్, సంజీవులు, అరుణ్, రమేష్ పాల్గొన్నారు.

లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే దేశంలో మహిళల హక్కుల కోసం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ నాయక్, నాయకులు శ్రీనివాస్ నాగేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ చౌరస్తాలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలయ్య, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మెన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మెన్‌లు మల్లికార్జున్ గుప్తా, నాగ భూషణం, మాజీ ఎంపీపీ రామ గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు శ్రీధర్, నాయకులు వెంకటేశం, గోపాల్ రావు, మొగులయ్య, రాజు, గోపాల్, దీనబంధవ్, పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అలాగే బీజేపీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభాకర్ గౌడ్, నర్సింలు, సతీష్, ఆంజనేయులు, వెంకటరమణ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఐడిఏబొల్లారం : మున్సిపల్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో బీఆర్‌ఎస్ యువ నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి యువకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అట్టడుగు వర్గాల కోసం జ్యోతిరావు పూలే ఎనలేనికృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువకులు సురేష్, కృష్ణ, శ్యామ్, నారాయణ్, జైరాం, నవీన్, రంజిత్, చందు, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని కొత్తపల్లి, నల్లవల్లి, కానుకుంట, అన్నారం, దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల తదితర గ్రామాల్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీల సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, వార్డు సభ్యులు లలిత, సత్యానారాయణ, ఆంజనేయులు, సరెడ్డి జైపాల్‌రెడ్డి, రాము, కార్యదర్శి రాములు, నాయకులు , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : మండలంలోని గుండ్లమాచనూర్, బోరపట్ల, తుర్కల ఖానాపూర్ తదితర గ్రామాలలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు నర్సింగ్ రాజ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్య క్షులు పవన్ కళ్యాణ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు శ్రీశైలంలు మాట్లాడుతూ.. సాంఘిక దురాచారాలకు వ్యతిరే కంగా గళం విప్పిన మహనీయుడు, మహిళా సాధికారత కొరకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకర్, కృష్ణ, అశోక్, మహేష్, సాయి, కమలాకర్, ఆంజనే యులు, నాగరాజు, సురేష్, మాణిక్యం, అశోక్, బాలాజీ, నవీన్, మల్లేష్, భాస్కర్, శేఖర్ గౌడ్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : సిర్గాపూర్ మండల కేంద్రంలో, కల్హేర్ మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వివిధ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సంజీవరావు పాటిల్, అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం పూలే ఎన్నో పోరాటాలు చేశాడన్నారు. తనభార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకాలు అందించడంలో తోడ్పడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బాబు, నాగధర్, ప్రకాష్, అంబాదాస్, అశోక్, సాయిలు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.


పటాన్‌చెరు


సంగారెడ్డి


గుమ్మడిదల


సంగారెడ్డి


జహీరాబాద్


జహీరాబాద్


జోగిపేట


ఐడిఏబొల్లారం


హత్నూర


నారాయణఖేడ్


నారాయణఖేడ్


కల్హేర్

జ్యోతిబా పూలే భవన నిర్మాణానికి ఎకరా స్థలం కేటాయింపు

కోటి రూపాయల బడ్జెట్ కేటాయించిన మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి



జాతీయ బీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి మేరకు మహాత్మా జ్యోతిబా పూలే భవన్ నిర్మాణానికి కందిలో ఒక ఎకరం భూమి మంజూరు పత్రాలను అందజేసి.. ఒక కోటి రూపాయల బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ.. పూలే భవనంతో పాటు కోటి రూపాయలు ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, మంత్రి హరీశ్‌రావుకి, కలెక్టర్ శరత్‌కు, టీఎస్ హెచ్‌డిసి చైర్మెన్ చింతా ప్రభాకర్‌కు, అదనపు కలెక్టర్ వీరారెడ్డికి, ఆర్డీవో నగేష్‌కు, జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్‌కు, కంది తహసీల్దార్ జాతీయ బిసి సంక్షేమ సంఘం, దళిత, బహుజన సంఘాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పూలే పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం : చుక్క రాములు

నవతెలంగాణ-పటాన్‌చెరు



సామాజిక వివక్షకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుక్క రాములు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. భారతదేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా పేద అణగారిన, అంటరాని ప్రజల హక్కులకోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించడన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప మహెూన్నత వ్యక్తి అన్నారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పూలే చేసిన త్యాగాలను స్మరిస్తూ సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏప్రిల్ 6 నుండి 14 వరకూ సామాజిక సమస్యలపై ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామాజిక ఉద్యమాలకు సంఘీభావంగా సీఐటీయూ సభ్యుల నుండి నిధిని సేకరించాలని భావించామన్నారు.ఈ సమావేశానికి హాజరైన కార్మికులనుండి చుక్క రాములు స్వయంగా సంఘీభావ నిధిని సేకరించారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హెచ్.వెంకట్రావు, ఎ. వీరారావు, వి.సదాశివ రెడ్డి, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

11 వారాల ఉపాధి బకాయిలను వెంటనే చెల్లించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు 11 వారాలుగా ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు అన్నారు. మంగళవారం సంగారెడ్డి మండల పరిధిలో గల ఇస్మాయిల్‌ఖాన్‌పేట్, కంది మండల పరిధిలోగల ఆరుట్ల గ్రామాలలో ఆయన పర్యటించి మాట్లాడారు. రాష్ట్ర సాఫ్ట్‌వేర్‌ను కేంద్రం కంట్రోల్‌లోకి తీసుకొని నెలల తరబడి ఉపాధి డబ్బులు ఇవ్వకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు మండుటెండలో పనిచేస్తే నెలలు గడుస్తున్నా కూలీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పేదల నుండి ఉపాధి హామీని దూరం చేసే ఆలోచనలో భాగమే బకాయిలు పేరుకుపోయాయని ఎద్దేవా చేశారు. వెంటనే ఉపాధి బకాయిలను చెల్లించాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు టెంట్లు, మెడికల్ కిట్లు, మంచినీళ్లు, పనిముట్లను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, వీరేశం, శ్రీకాంత్, దుర్గయ్య, మల్లేశం, శంకరయ్య తదితర కూలీలు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

- లేని యెడల మీరు రాజకీయాలను వదిలేస్తారా?
- కౌన్సిలర్ సవాల్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బీజేపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి రాజకీయ దురుద్దేశంతో తనపట్ల చేసిన ఆరోపణలు నిరాధారమైనవని.. ఆ ఆరోపణలు నిరూపిస్తే తాను కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ సవాల్ విసిరారు. బీసీ కాలనీలో కౌన్సిలర్‌గా ఉన్న తనపై మంగళవారం సోషల్ మీడియా వేదికగా కబ్జా, అవినీతి ఆరోపణలు చేశారని.. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసినట్టు గానే భావిస్తున్నానన్నారు. సుమారు 35 ఏళ్ళ క్రితం ఏర్పడిన బీసీ కాలనీలో కనీస అవసరాలైన తాగునీరు, మురుగు నీరు కాలువలు, రోడ్లు, నిత్యావసరాలకు వినియోగించే నీళ్ళు సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతుంటే.. తాను కౌన్సిలర్‌గా గెలిచిన తరువాత చాలా వరకూ సమస్యలు పరిష్కారం చేసానన్నారు. గతంతో పోల్చుకుంటే తన ఆధ్వర్యంలోనే కొంతమేరకైనా అభివృద్ధి జరిగిందన్నారు. మున్సిపల్ పాలకులు అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడల వల్లే ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు అందడం లేదన్నారు. అన్నీ తెలిసి కూడా శ్రీకాంత్‌రెడ్డి నిరాధారమైన ఆరోప ణలు చేస్తున్నారన్నారు. తనపై చేసిన ఆరోప ణలు నిరూపిస్తే రాజీనామాకి తాను సిద్ధంగా ఉన్నట్లు గోపాలమ్మ సవాల్ విసిరారు. ఒకవేళ తనపై చేసిన ఆరోపణలు, విమర్శలను నిరూపించకపోతే శ్రీకాంత్‌రెడ్డి రాజకీయాలకు స్వస్తి చెప్పి, క్షమాపణలు కోరాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో శ్రీకాంత్ రెడ్డిపై న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు గోపాలమ్మ చెప్పారు. అవసరమైతే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పేట మండల పరిధిలోని మూసాపేటకు చెందిన పగిడి శంకరయ్య భార్య లక్ష్మి మృతి చెందడంతో రైతు భీమా కింద రూ. 5 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్. మండల రైతు బంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్ కోఆప్షన్ సభ్యులు యాదుల్ నాయకులు వెంకటరెడ్డి అడివయ్య గజవాడ నరసింహులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.10 లక్షల నిధులు



ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ పట్టణంలోని గాంధీనగర్‌కు సంబంధించిన పలు బస్తీల్లో ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతితో కలిసి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పర్యటించారు. బస్తీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మొదటగా బుడగ జంగాల బస్తీకి వెళ్లిన ఎమ్మెల్సీ అక్కడి మహిళలు, బస్తీ వాసులతో మాట్లాడారు. బుడగ జంగాల బస్తీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి తన సిడిపి నిధుల నుంచి రూ.5 లక్షలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రకటించారు. ఆనంతరం హనుమాన్ ఆలయ వీధిలో పర్యటించి అసంపూర్తిగా ఉన్న మహాత్మ గాంధీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయడానికి తన సిడీపీ నిధుల నుంచి రూ.5 లక్షలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ ప్రకటించారు. ఈ రెండు కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం పూర్తి అయ్యేవరకు నిధులను కేటాయించి, ప్రత్యక్ష పర్యవేక్షణతో పనులు త్వరగా పూర్తి చేయిస్తానని ఎమ్మెల్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీల నాయకులు ప్రశాంత్ రెడ్డి, సర్పంచులు శ్రీకాంత్, శ్రీను నాయక్, యామి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావు, యువ నాయకులు భాస్కర్, ప్రశాంత్ , తదితరులున్నారు.

విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మంత్రి హరీశ్‌రావును కోరిన జెడ్పీటీసీ రాజు రాథోడ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నాగలిగిద్ద జెడ్పీటీసీ రాజు రాథోడ్ జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మంత్రి హరీశ్‌రావును కోరారు. జిల్లాలో అన్ని ప్రాంతాలలో విలేకరులకు ఇళ్లస్థలాలు ప్రభుత్వం ఇచ్చిందని, అదేవిధంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న విలేకరులకు కూడా ఇవ్వాలని మంత్రిని కోరగా మంత్రి స్పందిస్తూ హామీ ఇచ్చారు.

నార్సింగికి కొత్త పంచాయతీ సెక్రటరీ



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రం లోని నార్సింగి గ్రామ పంచాయతీ నూతన పంచాయతీ సెక్రెటరీగా వెంకటేష్ మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పంచాయతీ కార్యాలయంలో నార్సింగి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి బాబు నాయకులు తాటికొండ సిద్దు, ఆకుల శ్రీనివాస్‌లు స్వాగతిస్తూ శాలువాతో సత్కరించారు.

రాంపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ధర్మారం ఆసుపత్రి డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు ప్రారంభించడంతో బడుగు బలహీన వర్గాల వారికి అన్ని మతాల కులాల వారికి ఎంతో సౌకర్యంగా ఉందన్నారు. రాంపూర్ ప్రజలు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేందర్, గ్రామ సర్పంచ్ రజిత, ఉప సర్పంచ్ నర్సింలు, కో ఆప్షన్ మెంబర్ గౌస్ డీఎంహెచ్‌ఓ చందు నాయక్, హెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి, కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ అర్హత పరీక్ష



నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండలం మోడల్ పాఠశాలలో ఈ నెల 16వ తేదీ నుంచి ఆరవ తరగతి అర్హత పరీక్ష నిర్వహించబడు తుందని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి తెలిపారు. అర్హత పరీక్ష రాసే విద్యార్థులు ఈ నెల 16వ తేదీన ఆరవ తరగతి విద్యార్థులకు సమయం 10 గంటల నుంచి12 వరకు, అలాగే ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు రెండు నుంచి నాలుగు గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, విద్యార్థులు తమతమ హాల్ టికెట్లను ఆన్‌లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని, సంబంధిత పత్రాలతో, పరీక్ష కేంద్రాలకు, ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ భూపాల్ రెడ్డి కోరారు.

ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి



మెదక్ డిఎస్పి సైదులు

నవతెలంగాణ-కొల్చారం

పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని మెదక్ డీఎస్పీ సైదులు అన్నారు. మంగళవారం పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించిన ఆయన కొల్చారం పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పోలీస్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని, నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పేకాట, గుట్కాలపై ప్రత్యేక నిఘా పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే దొంగతనాలు జరగకుండా రాత్రి పూట పెట్రోలింగ్ చేయాలన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన జహంగీర్



నవతెలంగాణ-ములుగు

మార్కెట్ యార్డులో రైతులు మార్కెట్ వినియోగదారుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం కొన్ని రోజుల క్రితం మరణించిన హమాలి విజయ్ కుటుంబానికి కమీషన్ ఏజెంట్లు, హమాలీలు, మార్కెట్ చైర్మన్ అండతో రూ.1.10లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. మార్కెట్ యార్డులో రైతులు, మార్కెట్ వినియోగదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని, మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి సభ్యులు బి. రాందాస్, ఏం. కృష్ణమూర్తి, జె.బాలయ్య , ఇ. బాపు రెడ్డి , బి. తిరుపతి నాయక్ , శ్రీమతి ఏ. మహాలక్ష్మీ , జి. కుమార్ యాదవ్ , కె. ప్రవీణ్ చారి, ఆర్. బాలామణి, టి. సురేష్, వి. చంద్ర శేఖర్ రెడ్డి , ఎన్. గణేష్ , ఈ. రామ కృష్ణ రెడ్డి శ్రీమతి హంస మహేష్ యాదవ్ , రైతులు, ఖరీదు దారులు, కమీషన్ ఏజెంట్లు, హమాలీలు, మార్కెట్ కమిటీ కార్యదర్శి బి. రేవంత్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారంటే మహిళలకు చదువు ఆవశ్యకతను గుర్తించి చదువు చెప్పడం వల్లేనని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, బీసీ అభివృద్ధి అధికారి కేశురాం, వివిధ సంఘాల నాయకులతో కలిసి ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కుల వ్యవస్థలో లోపాలను గుర్తించి ఆనాడే సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బాపూలే సంస్కరణల కోసం ఎంతో కృషి చేశారన్నారు. చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను గుర్తించి తన భార్య సావిత్రి పూలే కు చదువుచెప్పించి అందరు మహిళలు కూడా చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించారలన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సమాజంలో ఉన్నరుగ్మతలను, సాంఘీక దురాచారాలను తుదముట్టించేందుకు కృషి చేశారన్నారు. అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం పాటుపడిన మొదటి వ్యక్తి పూలే అని అన్నారు. కులవ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసినారని, సమాజంలో అందరు సమానంగా జీవిస్తున్నారంటే పూలే కృషి ఫలితమే అని అన్నారు. మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ సమాజంలో అందరు సమానమేనని, కులాలకు అతీతంగా అందరు ఐకమత్యంగా ఉండాలని కుల బహిష్కరణకు పాటుపడిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అని అన్నారు. అంతకుముందు స్థానిక ధ్యాన్ చంద్ చౌరస్తాలో గల జ్యోతి బా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి.యువజన సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్, బి..సి సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారాం, ఉపాధ్యక్షులు యాదగిరి, టీఎన్‌జీఓ కార్యదర్శి రాజ్ కుమార్, మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, డిఎస్పీ సైదులు, కౌన్సిలర్లు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు









నవతెలంగాణ-మెదక్ రూరల్

మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యం.గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవకారుడు జ్యోతిబాపూలే అన్నారు. అనేక విజయాలు సాధించిన జ్యోతిబాపూలే దేశంలోని పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించి సంఘ సంస్కర్తగా సమసమాజ స్థాపనలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. నేటి యువత జ్యోతిబా పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, కౌన్సిలర్లు జయరాజ్, ఆర్ కె.శ్రీనివాస్ భీమరి కిషోర్, నాయకులు రాగి అశోక్, అరవింద్ గౌడ్, సాదిక్, మధు, జగదీశ్వర్, ముకుందం,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. జీవితం మొత్తం బడుగు బలహీన వర్గాల హరిజన, గిరిజనుల, స్త్రీ విద్య, వితంతువుల కోసం, వితంతు వివాహాల కోసం పోరాడరన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే ఈ రోజు సమాజంలో స్త్రీలు ఆకాశంలో సగం అన్నిట్లో సగం అన్నట్టు ముందుకుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రమేష్, నరేష్, నర్సింలు, రాందాస్, మల్లికార్జున్, సిద్ధి రాములు, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-హవేలీఘనపూర్

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు హవేలీఘనపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు సంఘాల సంఘాల ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు మేకల సాయిలు, ప్రవీణ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఎంపీడీవో కార్యాలయంలో ముదిరాజ్ సంఘం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సమ సమాజ స్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేశారని ఎంపీపీ అన్నారు. పేట బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ అధ్యక్షుడు కోణం ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు, ఆయా సంఘాల నాయకులు పున్నయ్య, సంగమేశ్వర్ , నాందేడ్, దుర్గయ్య, రవి, నాగరాజు, సుధీర్, మండల బీజేపీ నాయకులు మండల శ్రావణ్ కృష్ణ, అనిల్, విలాస్ , సంగమేశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ డెస్క్

చేగుంట మండల మానవ వనరుల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, వివిధ సంఘాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, మనోహర్, బాల పోచయ్య, పెంట గౌడ్, రేఖ, పరంజ్యోతి,ప్రవీణ్, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీవీఆర్ఐటీలో జాతీయ మోడల్ ఎక్స్ షో





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ బీవీఆర్ఐటి సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం, కళాశాల ప్రాంగణంలో "జాతీయ మోడల్ ఎక్స్ పో - 2023" నిర్వహించారు. ఈ మోడల్ షోకు దేశం నలుమూలల నుంచి, వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు. పాల్గొని, మోడల్స్ ప్రదర్శించారు. 20కి పైగా ఇన్నోవేటివ్, మధ్య ప్రదేశ్ కి చెందిన సేజ్ యూనివర్శిటీ విద్యార్థుల ప్రదర్శించిన "స్మార్ట్ బ్రైన్ రినివబుల్ ఎనర్జీ " మోడల్‌కి, ప్రథమ సుహమతి లభించింది. ద్వితీయ సీబీఐటీ, హైదరాబాదు విద్యార్థులకు, విఐటీ భీమవరం విద్యార్థులు ఈ బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, బహుమతులు అంద చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్. దూబే, హెచ్ ఒడి డాక్టర్ కృష్ణారావు, మేనేజర్ బాపిరాజు, సివిల్ డిపార్ట్మెంట్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదంలో చనిపోయిన వారికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మెదక్ రూరల్ : గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన లేదా వికలాంగత్వం పొందిన వారికి ఆర్థిక సహాయం అందించడంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో హిట్ అండ్ రన్ (మోటార్ ప్రమాదాల పథకం-2022) పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గుర్తు తెలియని వాహనం డీకొట్టడం ద్వారా ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం గత ఏప్రిల్ 1, 2022 నుంచి మోటార్ ప్రమాదాల పథకం-2022 క్రింద జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ ద్వారా నష్టపరిహారం అందించాలని నిర్ణయించిందన్నారు. ఈ పథకం క్రింద చనిపోయిన కుటుంబాలకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం, గాయపడిన వారికి తక్షణ వైద్య చికిత్స నిమితం రూ.50 వేల ఆర్థిక సహాయం అందించనుందన్నారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీలు ప్రతి మూడు మాసాలకొకసారి సమావేశమై అప్పటి వరకు జరిగిన ప్రమాదాలపై పూర్తి నివేదికలను పరిశీలించి ఆమోదం అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ నేరుగా లబ్ధిదారుని ఖాతాకు డబ్బులు పంపుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 17 ప్రమాద కేసులు నమోదు కాగా 15 కేసులపై ఎఫ్.ఐ.ఆర్., పోస్ట్ మార్టం నివేదికతో పాటు సంబంధిత తహసీల్దార్లు ఎవరికీ క్లెయిమ్ అందించాలో వివరాలు కమిటీకి అందించారన్నారు. మిగిలిన రెండు కేసులపై త్వరితగతిన విచారణ జరిపి నివేదికలు అందించాలని రమేష్ తెలిపారు. మెదక్ డిఎస్పీ సైదులు, తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, ఆర్.డి.ఓ. సాయి రామ్ పాల్గొన్నారు.

పోలీస్ కన్వెన్షన్ హాల్‌కు భూమి పూజ చేసిన మంత్రి



నవతెలంగాణ-సంగారెడ్డి

పోలీస్ కన్వెన్షన్ హాల్‌కు మంత్రి తన్నీరు హరీశ్‌రావు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పోలీస్ సిబ్బంది కుటుంబాలలో జరిగే శుభకార్యాలు నిర్వహించుకునేందుకు మూడు ఎకరాల విస్తీర్ణంలో 8 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో ఫైవ్ స్టార్ హొటల్‌ను తలపించే విధంగా పోలీస్ కన్వెన్షన్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కన్వెన్షన్ హాల్‌ను పోలీస్ ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరు ఉచితంగా ఉపయోగించుకోవచ్చునన్నారు. ఖాళీ సమయాల్లో బయటి వ్యక్తులకు అవసరాలకు ఇవ్వడం ద్వారా వచ్చిన సొమ్మును, జిల్లా పోలీసుల శాఖ అత్యవసర పరిస్థితులలో వినియోగించుకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ మాట్లాడుతూ జిల్లా పోలీసుల సంక్షేమానికి పోలీస్ కన్వెన్షన్ హాల్ జిల్లా పోలీస్ శాఖకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా పోలీసు సంఘం తరపున అధ్యక్షులు దుర్గారెడ్డి ఆసిఫ్ మంత్రి హరీశ్‌రావుకు పూల మొక్కను అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్, జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ చైర్ పర్సన్ (మాజీ ఎమ్మెల్యే) చింతా ప్రభాకర్, డిసిసిబి చైర్మన్ పట్నం మాణిక్యం, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, పోలీస్ శాఖ తరపున అడిషనల్ ఎస్పీ టీ ఉషా విశ్వనాథ్, డీఎస్పీలు రవీందర్ రెడ్డి డీఎస్పీ సంగారెడ్డి, భీమ్ రెడ్డి డిఎస్పి పటాన్చెరు, రఘు డిఎస్పి జహీరాబాద్, డిఎస్పి నారాయణఖేడ్ జిల్లా సిఐలు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

మనస్థాపం చెంది వృద్ధుడి ఆత్మహత్య



నవతెలంగాణ-కొల్చారం

మనస్థాపం చెందిన వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొల్చారం మండలం అప్పాజీ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అప్పాజీపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన శేఖర్(58)కు నలుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నప్పటికీ గత కొన్ని ఏళ్ల కాలంగా తనను ఏ మాత్రం పట్టించుకోక పోవడంతో మనస్తాపానికి గురయ్యారని తెలుస్తోంది. మనస్తాపానికి గురైన శేఖర్ మంగళవారం తెల్లవారుజామున ఊరి చివరలోని చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు గద్దర్ రాక

నవతెలంగాణ-నార్సింగి : మండలంలోని నర్సంపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 11 గంటలకు జరగనున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, వివిధ కుల సంఘాలు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని నిర్వహకులు కోరారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర





నవతెలంగాణ-సంగారెడ్డి

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్ర (బైక్ యాత్ర) మంగళవారం కంది మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైంది. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగం రిజర్వేషన్లు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై అంబేద్కర్ పూలే సందేశ్ యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సామాజిక న్యాయానికి గొడ్డలి పెట్టుగా మారిందన్నారు సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరిస్తుందని, దీంతో రిజర్వేషన్లు లేకుండా పోతున్నాయన్నారు. దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు కట్ట పెడుతూ వారికీ ఊడిగం చేస్తుందన్నారు. నీతి అయోగ్ పేరుతో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లేకుండా చేసిందన్నారు దళిత గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తొలగించేందుకు సిద్ధమయ్యారన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై బీజేపీ ఆర్ఎస్ఎస్ దాడి చేస్తుందన్నారు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళిత గిరిజన మైనార్టీ బీసీ మహిళలపై అత్యధికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో నిరుద్యోగం ధరలు దారిద్రం పేదరికం మునుపెన్నడు లేని విధంగా పెరిగిందని అన్నారు. దేశభక్తి ముసుగులో దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు మనువాదాన్ని ప్రతిఘటిస్తామని భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ కుమార్, రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, సంఘం నాయకులు మహేష్, బందయ్య నర్సింలు, రాజేష్, అనిల్, శ్రీధర్, నరేష్, భాస్కర్, శ్యామ్, ప్రభు, పాపయ్య గణేష్, జంగయ్య, శివ, శ్రీధర్, కేవీపీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సిద్దిపేట
బుధవారం 12 ఏప్రిల్ 2023



వెల్దండి లక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

రోడ్డు ప్రమాదంలో పెద్దమసాన్ పల్లికి చెందిన వెల్దండి లక్ష్మి మరణించడం చాలా బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పెద్దమసాన్ పల్లి గ్రామంలో ఆమె పార్థీవ దేహానికి నివాళులర్పించి, ఆమె కుమారుడు ప్రశాంత్, కుమార్తె మౌనికలను పరామర్శించి, ఓదార్చారు. మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రూ.4000 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు బీమా ద్వారా వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో లక్ష్మి భర్త లింగం తీవ్రంగా గాయపడడం బాధాకరమన్నారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంది రాంరెడ్డి, సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, నాయకులు పన్యాల ఎల్లారెడ్డి, కొల కనకయ్య,తాళ్ల నర్సింలు,కనకయ్య తదితరులు ఉన్నారు.

ఒకప్పుడు బస్సులు కావాలంటే డిపోల చుట్టూ తిరిగే పరిస్థితి

- ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్



నవతెలంగాణ-చేర్యాల

ఒకప్పుడు బస్సులు కావాలంటే డిపోల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని నేడు తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తున్నారని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ తెలిపారు. మండల పరిధిలోని నాగపురి గ్రామంలో మంగళవారం సిద్దిపేట బస్ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని వికలాంగులకు ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని ఆర్టీసీ ద్వారా ప్రభుత్వం అందిస్తుందని ఈ బస్సు పాస్ ద్వారా రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో 50% రాయితీతో ప్రయాణం చేయవచ్చు అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని ప్రతి ఒక్కరూ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగపురి సర్పంచ్ సంతోషి-కరుణాకర్, శభాష్ గూడెం సర్పంచ్ బొడ్డు స్వప్న, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ కత్తుల కృష్ణవేణి, ఉపసర్పంచ్ ఎల్లేశం, సిద్దిపేట డిపో సిఆర్సి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సందీప్,రాజు రమేష్,రజిత పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల

దేశంలో మోడీ సర్కారుకు వ్యతిరేకంగా 'బీజేపీకో హఠావ్.. దేశ్ కో బచావ్' పేరిట దేశ వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఈ నెల 14న హైదరాబాద్‌లో యాత్ర ప్రారంభమై మే 14 వరకు 119 నియోజకవర్గాల్లో 'ఇంటింటికి సీపీఐ' పేరిట కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. నెల రోజులపాటు జరిగే సీపీఐ ఇంటింటా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, కర్రె అంజనేయులు, తిగుల్ల రాకేష్, తన్నీరు శ్రీనివాస్, సకినాల బాలరాజ్, ఎండి. షాదుల్లా, శంకరయ్య సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన అభ్యర్థులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి


- ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆరోషిక రెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట

పోలీస్ ఉద్యోగాల నియామకంలో నష్టపోయిన అభ్యర్థులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ డైరెక్టర్ ఆరోషిక రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ పోలీస్ బోర్డుపై పోరాటం చేస్తున్న అభ్యర్థులకు అండగా ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ వంతుగా రూ . 3 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సమస్యలపై పోరాటం చేస్తున్న 33 జిల్లాలకు చెందిన అభ్యర్థులు పట్టణ కేంద్రంలోని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయానికి వచ్చారని తెలిపారు. గత 5 నెలల నుంచి హైకోర్టులో పోలీస్ రిక్రూట్మెంట్ సమస్యలపై పోరాటం చేస్తున్నామని, సహాయం కావాలని కోరినట్లు తెలిపారు. వారి న్యాయ పోరాటానికి తమ ఫౌండేషన్ వంతుగా రూ. 3 లక్షల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. తమ ఫౌండేషన్ నిరుపేద రైతులకు, కౌలు రైతులకు అండగా ఉంటుందనీ, ఈ అభ్యర్థులు కూడా ఒక నిరుపేద రైతు కుటుంబాలకు చెందినవారేనని, ఈ ప్రభుత్వం ఎవరికీ న్యాయం చేస్తుందో ప్రజలే గమనించాలన్నారు. బంగారు తెలంగాణ కాదు ఇది బలిదానాల తెలంగాణగా మారిందన్నారు. ప్రభుత్వం ఇంత అవినీతికి పాల్పడితే, ప్రజా సంఘాలు, నాయకులు ఎక్కడికి పోయారన్నారు. వెంటనే ప్రజాసంఘాలు, పార్టీ నాయకులు నష్టపోయిన అభ్యర్థులకు అండగా ఉండాలని కోరారు.


నేటి నుంచి సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్

నేటి నుంచి సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు దేవాలయాన్ని ముస్తాబు చేశారు. భద్రాచలంలో రాముని కళ్యాణం జరిగిన పదిహేను రోజులకు గజ్వేల్ పట్టణంలో ప్రతి ఏటా ఇక్కడ సీతారామ ఉమామహేశ్వర కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. పట్టణంలోని సీతారామ ఉమామహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ఆరు రోజులపాటు జరగనున్నాయి. ఇందులో భాగంగా బుధవారం స్వస్తి వాచనం, గురువారం వాయుదేవ పుణ్య అవచం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. శుక్రవారం స్వామివారి ఎదుర్కొల్లు, అదే రోజు రాత్రి సీతారామ ఉమామహేశ్వర కళ్యాణోత్సవం నిర్వహిస్తారు, శనివారం పొన్నసేవ, నంది వాహన సేవ, భద్రకాళి పూజ నిర్వహించనున్నారు. ఆదివారం అగ్నిగుండాలు, ఉమామహేశ్వర విగ్రహాలను పురవీధుల్లో ఊరేగిస్తారు. సోమవారం సీతారామ ఉమామహేశ్వర విగ్రహాలను పుష్ప రథోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందుకుగాను నిర్వాకులు వారం రోజులుగా దేవాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కరపత్రాలను విడుదల చేసి గజ్వేల్ పాత తాలూకా పరిధిలో ప్రతి గ్రామానికి పంపడం జరిగింది. సీతారామ ఉమామహేశ్వర ప్రతి ఏటా మాదిరిగా సమీప జిల్లాల నుండి భారీ సంఖ్యలో భక్తులు కానున్నారు.

మద్దూరు లో బలగం చిత్రం ప్రదర్శన



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో రామాలయ యూత్ ఆధ్వర్యంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి సహకారంతో బలగం చిత్రాన్ని సోమవారం రాత్రి ప్రదర్శించారు బలగం చిత్రంలో ఉన్న అన్నదమ్ముల ఆత్మీయతలను కుటుంబాల బంధుత్వాలను చిత్రం లో ఉన్న సన్నివేశాలను చూసి ప్రజలు భావోద్యోగాలకు లోనై కన్నీటి పర్వతమయ్యారు చిత్రాన్ని ప్రదర్శించిన రామాలయ యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు

కంటి వెలుగుపై సన్నాహక సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

కంటి వెలుగును విజయవంతం చేయాలని నంగునూరు గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో కంటి వెలుగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ వారంలో ప్రారంభమయ్యే కంటి వెలుగులో అందరూ పాల్గొనేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజలి, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, పీహెచ్ఎన్ హేమలత, సూపర్వైజర్ పద్మా భాయి, ఏఎన్ఎం రజిత, వార్డు సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి యూత్ క్లబ్ పి ఆర్ ఓ మంకాళ సంతోష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వాసవి క్లబ్ డిస్ట్రిక్ ఇంచార్జ్ నవీన్ కుమార్, వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు మాంకాళ నాగరాణిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, పి ఆర్ ఓ అయిత శంకర్, మంకాల సుప్రియ, కొమరవెల్లి సంతోష్ , మాంకాల సంతోష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా విద్య కోసం జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే





నవతెలంగాణ- సిద్దిపేట

మహిళా విద్య కోసం జీవితాంతం పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ, జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. మహాత్మా జ్యోతిభాపూలె 197 వ జయంతి సందర్భంగా మంగళవారం విపంచి కళానిలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి మురళి అధ్యక్షతన జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా, బాలికల విద్యా ప్రాముఖ్యతను గుర్తించి, తన భార్య సావిత్రిబాయి పూలెకు చదువు చెప్పి, ఆమె ద్వారా మహిళలకు చదువు చెప్పించి ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పూలె దంపతులు జీవితాంతం కృషి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు చదువుకునేలా కృషి చేశారన్నారు. అనంతరం జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు సాకి ఆనంద్, ఎల్లం, మల్లయ్య, శోభా రఘురామ్, చింతల మల్లేశం, ఆత్మ చైర్మన్ ప్రభాకర్ వర్మ బిసి, ఎస్సీ, ప్రజాసంఘాల నాయకులు బాలలింగం, శంకర్, అరుణ్, కనకయ్య, రాములు, నర్సింలు, నరేందర్, మురళి, భీమసేన, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పులే అని ఎంఆఎఫ్ సంఘం గజ్వేల్ అధ్యక్షులు సల్లా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఎంతోమంది మహిళలకు సావిత్రి భాయిచే విద్యను నేర్పించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో జ్యోతిరావ్ పులే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జ్యోతిరావ్ పులే జయంతోత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్, అక్కరవేణీ పోచయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పులే జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక జ్యోతిరావ్ పులే దంపతుల విగ్రహాలకు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, అయా పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాలర్పించారు.

నవతెలంగాణ-చేర్యాల

సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతి రావు పూలేను ఆదర్శంగా తీసుకుని పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, కర్రె అంజనేయులు, ఎండీ. షాదుల్లా, తిగుళ్ల రాకేష్, తన్నీరు శ్రీనివాస్, సురేందర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, మాల మహానాడు జిల్లా ప్రచార కార్యదర్శి మేడిపల్లి నరసింహ, జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, డివిజన్ అధ్యక్షుడు చింతల విజయ్ కుమార్, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు పుట్టరాజు, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు గుస్క వాసంతి, యూత్ పట్టణ అధ్యక్షుడు చందా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లకావత్ మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ లఖావత్ మానస సుభాష్, ఎంపీడీవో కుమారస్వామి, ఏపీవో పద్మ ఎంపీఓ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పరశురాములు, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పూలే జయంతి వేడుకలు

మండలంలోని మిర్జాపూర్, పందిల్ల, నాగారం, రావులపల్లి, వంగ రామయ్య పల్లి , మాలపల్లి, పోతారంతో పాటు పలు గ్రామాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తరాల లతా మహేందర్, తోడేటి రమేష్, బత్తుల సునీత శ్రీనివాస్, గంగం మదన్మోహన్ రెడ్డి, వంగ విజయలక్ష్మి, బత్తిని సాయిలు, బత్తుల మల్లయ్య పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, రాజమ్మ, శారద, జ్యోతి కల్పన, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విద్యతోనే కుల,లింగ వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వంగా ఉంటారని ప్రతి ఒక్కరూ చదువుకునేలా రూపకల్పన చేసిన మహనీయులను మరువద్దని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ హక్కుల రజిత వెంకన్న అన్నారు. మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు కొంకటి నళినీ దేవి, బొజు రమాదేవి, కోమటి స్వర్ణలత, ఐలేని శంకర్ రెడ్డి, యండి అయూబ్, బొల్లం శ్రీలత, కమిషనర్ రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ..

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్ట ణంలో అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , కౌన్సిలర్ వల్లపు రాజు పున్నసది లావణ్య, జిల్లా మాజీ జాయింట్ కన్వీనర్ వెన్నరాజు, మరియాల రాజిరెడ్డి, బీసీ సెల్ పోతుగంటి బాలయ్య, ఎస్టీ సెల్ బిక్యా నాయక్ బూరుగు కృష్ణస్వామి, బెజ్జంకి బాబు, గడిపే సింగరి, ఎదురు సుధాకర్ ,వేల్పుల సంపత్, విద్యాసాగర్, కమలహాసన్, బందెల హరీష్, జిల్లా రమేష్, బురుగు సతీష్, విస్వతేజ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

అట్టడుగు వర్గాలకు అక్షరం అందించిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ జాలని యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చేబర్తిలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని, ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాలు పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు అశోక్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్, ఉపసర్పంచ్ స్వామి,కమిటి నాయకులు కనకరాజు, చిన్ని కృష్ణ, సారథి ఫౌండేషన్ చైర్మన్, కో - ఆప్షన్ సభ్యులు శేఖర్ గుప్త, వార్డు సభ్యులు బాల్ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, టెక్నీకల్ అసిస్టెంట్ స్వామి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, బహుజన నాయకులు గణేష్ నర్సింగారావు, భాస్కర్, రాంబాబు, తదితరులున్నారు.

నవతెలంగాణ-మద్దూరు

జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, దూల్మిట్ట మండల కేంద్రంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లో ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెబర్తి యాదగిరి మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఇంచార్జి మైస రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ముద్రధి కృష్ణ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర నాయకులు ఉప్పరి పల్లి నాగభూషణం మాదిగ , మాదిగ ఉద్యోగుల సమాఖ్య మహిళ నాయకురాలు చేబర్తి శ్యామల మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య గజ్వేల్ మండల ఇంచార్జ్ సల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పైసా బాబు, పళ్లిపాటి రాజు, ఎర్రోళ్ల గంగాధర్, జోగు రవి, మమత, కరుణ తదితులున్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అంబేద్కర్ ఆశయ సాధన సమితి కన్వీనర్, మట్టి మనిషి పౌండేషన్ చైర్మన్ పరశురామ్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే జగదేవపూర్ మండల కేంద్రంలో గల అంబెద్కర్ చౌరస్తాలో జైబీమ్ యూత్ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా ఫ్రంట్ నాయకులు ఈశ్వర్, ఉపాధ్యాయులు రవి, హరికిషన్ రావు, సంఘం నాయకులు గణేష్, దినేష్, మహేష్, కర్నాకర్, కనకరాజు, కనకయ్య, సత్యనారాయణ, ఐలయ్య, అంజనేయులు, రమేష్, నరేష్, నవీన్, శివశంకర్, నాగరాజు, సతీష్, నవీన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనిదని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ శతాబ్దంలో అంట రానితనం, విద్యా వివక్ష మీద అలుపెరుగని పోరాటం సాగించారన్నారు. సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గురుకుల విద్యతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. తెలంగాణ ప్రభుత్వ కృషి వెనుక మహాత్మా పూలే ఆదర్శాలు, ఆశయ సాధన లక్ష్యాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, కంకణాల నర్సింలు, కోఆప్షన్ సభ్యులు ఎండీ కలీమోద్దీన్, మార్కెట్, సొసైటీ వైస్ ఛైర్మన్లు కంది రాంరెడ్డి, కుర్మ యాదగిరి, ఎంపీటీసీ వేల్పుల స్వామి, మండల యూత్ అధ్య క్షుడు మాదాసు అరుణ్ కుమార్, నాయకులు పన్యాల ఎల్లారెడ్డి, కుంభాల శ్రీనివాస్, ఎం. చంద్రారెడ్డి, సుతారి రమేష్, బక్క కనకయ్య, మంగ నర్సింలు, మెట్టు స్వామి, ఎల్లం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నరేందర్ గౌడ్, పర్శరాములు, సంతోష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు తగరం అశోక్, వెంకట్ గౌడ్, జంగిడి భిక్షపతి, బోయిని శ్రీనివాస్, చిక్కుడు రమేష్, బైరాగౌడ్, బైరారెడ్డి, భాస్కర్ గౌడ్, ఆంజనేయులు, వెంకటేశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మహాత్మజ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం నంగునూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెలికాని యాదగిరి, అనరాజు నాగరాజు, సాదుల పవన్, జంగిటి శ్రీనివాస్, కందికట్ల రాజు, అనరాజు రాజు, గద్దల రాజు, వేణు గౌడ్,పాపి గారి లక్ష్మణ్,సాగర్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి నవీన మాట్లాడుతూ మహిళల కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళా అభివృద్ధి కోసం కృషిచేసిన పులే అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ఆయన మార్గదర్శకంలో అందరూ నడిస్తే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయంలో కవి సమ్మేళనం

నవతెలంగాణ-సిద్దిపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని జిల్లా గ్రంథాలయ సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన కవిసమ్మేళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏవిఎన్ రాజు తెలిపారు. ఈ కవిసమ్మేళనంలో సిద్దిపేటలోని సాహితీ సంస్థలు, కవులు, రచయితలు, గాయకులు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

మహిళలు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సౌమ్య అన్నారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సౌమ్య పరిశీలించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మండలంలోని గ్రామాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తుందని ఆమె తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, సి హెచ్ ఓ శేషగిరి, హెల్త్ అసిస్టెంట్ రఘు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

వాగులోకి మరింత నీరు వదలాలి



నవతెలంగాణ-నంగునూరు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తై రంగనాయక సాగర్ ప్రాజెక్ట్ ద్వారా నంగునూరు మండలంలోని పెద్ద వాగులోకి నీళ్లు వచ్చాయి. అయితే పెద్దవాగులోకి వచ్చిన కాళేశ్వరం నీళ్ల కొన్ని గ్రామాలకు లబ్ధి చేకూరుతుంది. రంగనాయక సాగర్ నుంచి వచ్చే నీటిని కొన్ని గ్రామాల్లో గండి కొట్టి నీటిని తరలించడం ద్వారా అక్కెనపల్లి పెద్ద వాగుపై ఆధారపడ్డ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గింజలు వేసే పరిస్థితిలో వరి పంట పూర్తిగా ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్ళ వేగం పెరిగి అక్కెనపల్లి శివారులో ఉన్న రెండు చెక్ డ్యాంలు నిండితే సుమారు ఒక వేయి ఎకరాల్లో వరి పంటను బతికించవచ్చని రైతులు ప్రాదేయ పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాగు పరివాహక ప్రాంతంలో తమ పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు చేయూత



నవతెలంగాణ-బెజ్జంకి

1988-89 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన తోటి సహచర స్నేహితులు వివిధ కారణాలతో మృతి చెందారు. మృతి చెందిన ఐదు కుటుంబాలకు తమ వంతుగా మంగళవారం సహచర స్నేహితులు రూ.10,116 చొప్పున ఆర్థిక సహాయమందజేసి చేయూతనందించారు. సహచర స్నేహితురాలు ద్యావనపల్లి దన్యజ సుమారు రూ.30 వేలు ఆర్థిక సహాయమందజేసి చేయూతనందించారు. యాగండ్ల రవికుమార్, గాజర్ల శ్రీనివాస్, మచ్చ వెంకటేశం, నరెడ్ల శ్రీనివాస్, లక్ష్మణ్, తిరుపతి, తిరుపతి రెడ్డి, మల్లయ్య, సత్తయ్య, రాజశేఖర్, యాదగిరి పాల్గొన్నారు.

నేటి నుంచి గుడికందులలో కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట

గుడికందుల గ్రామంలో బుధవారం నుంచి కంటి వెలుగు శిబిరం ప్రారంభం అవుతుందని వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని కాన్గల్ గ్రామంలో కంటి వెలుగు శిబిరం ముగిసిందని తెలిపారు. 12వ తేదీ నుంచి 25వ తేది వరకు దాదాపు 9 రోజుల పాటు గుడికందుల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరం కొనసాగనుందన్నారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు, గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎంపీపీపై అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిపై బీజేపీ సైనిక సేవాదళ్ అధ్యక్షుడు బద్దిపడగ శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా అసత్య ఆరోపణలు చేయడంతో బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ యూత్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెడుతూ అసభ్యకరమైన పదాలతో దూషించినందుకు బద్దిపడగ శ్రీనివాసరెడ్డిపై మద్దూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఉమ్మడి మద్దూరు మండల ఇంచార్జ్ పాకాల కిరణ్ కుమార్ రేబర్తి మాజీ ఉప సర్పంచ్ గవ్వల గణేష్ రేబర్తి యూత్ అధ్యక్షుడు నీరటి రమేష్ వల్లంపట్ల యూత్ అధ్యక్షుడు బోడపట్ల ఆంజనేయులు మండల నాయకులు కోడిపల్లి నరేష్ పాల్గొన్నారు.

పల్లె పల్లెకు ఓబీసీ, గడపగడపకు బీజేపీ



నవతెలంగాణ-మర్కుక్

పల్లె పల్లెకు ఓబీసీ గడపగడపకు బీజేపీ నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకురావటం జరుగుతుందని మర్కుక్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు బపత్తి మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో ఓబీసీ మోర్చా పక్షాన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రటరీ కడారి నరేంద్ర , హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బీసీలకు ప్రథమ స్థానం ఇచ్చారన్నారు. 9వ నిజాం కేసీఆర్ బీసీలను నయవంచన చేస్తున్నారనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తడుపునూరి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్ సింగ్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట ప్రవీణ్ తదితరులున్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని అనుకాన్‌పల్లి తాండాలో వారం రోజుల క్రితం బీఆర్ఎస్ తాండా అధ్యక్షుడు నర్సింహులు తండ్రికి యాక్సిడెంట్ అయింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎం వంశీధర్ రెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి నరసింహులు తండ్రిని పరామర్శించి.. ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నారాయణఖేడ్ ఆత్మ చైర్మెన్ రామ్‌సింగ్, కిష్టాపూర్ సర్పంచ్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు మంద నారాయణ ఉన్నారు.



రాపర్తిలో ఘనంగా భజన కార్యక్రమం

నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్ మండలంలోని రాపర్తి హనుమాన్ మందిర్‌లో మంగళవారం నిర్వహించిన భజన కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల హనుమాన్ భక్తులు, భజన మండలి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భజన మండలి భక్తులను రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు, జాతీయ గౌడ సంఘం ఉపాధ్యక్షులు, బాచేపల్లి సొసైటీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ డి సాయిబాబా గౌడ్ శాలువాలతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.శ్రావణ్‌కుమార్, ఉప సర్పంచ్ అంజయ్య, పరమానందం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌రెడ్డి వ్యాఖ్యల పట్ల పార్టీకి సంబంధం లేదు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మీడియా వ్యక్తుల పట్ల సోషల్ మీడియా ద్వారా బీజేపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆయన వ్యక్తిగతమే అని.. వాటితో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు టి.రవీందర్‌రెడ్డి అన్నారు. మీడియా వ్యక్తుల సలహాలు సూచనలతో ఇప్పటికే ఎన్నో సమస్యల్ని పరిష్కరించడం, అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. శ్రీకాంత్‌రెడ్డి కావాలనే ఎవరో ఒకరి ప్రోద్భలంతో కొందరిని లక్ష్యంగా చేసుకుని ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా భావిస్తున్నావ న్నారు. ఈ వ్యాఖ్యల పట్ల తాను ఎంతగానో చింతిస్తున్నట్టు తెలిపారు. మీడియా వ్యక్తుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనుక్కు తీసుకోవాలని సూచించారు.



అఖిల భారత కిసాన్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట

కార్మిక, కర్షక భవనంలో అఖిల భారత కిసాన్ సభ 88వ వార్షికోత్సవం సందర్భంగా సిద్దిపేటలో జెండాను జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా నక్కల యాదవరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, బారెడ్డి, బాలయ్య, కనకదారి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేస్తూ విజయవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 అమలుపై మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి, విద్యుత్తు, పోలీసు, హెచ్ఎండబ్లుఎస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్‌చెరు, రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రధానంగా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడం, బహిరంగంగా వ్యర్థాలు పారవేయకుండా చూడడం, చెత్త వేసే ప్రదేశాలను గుర్తించడం, మురిగినీటి కాలువలు, నాళాల చుట్టూ ఫెన్సింగ్ వేయడం, స్వచ్ఛ వార్డులు గుర్తించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛతలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే కాలనీలకు అవార్డులు అందించాలని కోరారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కనెక్షన్లు సరి చూడడం, పాత స్తంభాల స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీస్ శాఖ కాలనీలలో



నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మూడు డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని క్రషర్లపై చర్యలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

నిబంధనలు పాటించని క్రషర్లపై చర్యలు తీసుకుంటామని రాష్ట్రమైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం మండలంలోని లక్డారం గ్రామంలో క్రషర్, క్వారీలను రాష్ట్ర మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. క్రషర్ యాజమాన్యాలు ఏ ఒక్క నిబంధనను పాటించడం లేదని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్తులంతా మైన్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంటే అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. గ్రామంలో కాలుష్య స్థాయి పెరిగిపోయి గ్రామస్తులు దినదిన గండంగా బతుకుతున్నామన్నారు. మైనింగ్ వ్యాపారులు విచ్చలవిడి తనానికి గ్రామం విలవి లాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాలుష్య నియంత్రణ అధికారులు ఇటువైపు చూడకపోవడం వెనక ఉన్న మర్మం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి లక్డారం గ్రామంలోని క్రషర్లు, క్వారీల నిబంధనల ఉల్లంగన పై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని కోరారు. మైన్స్ వల్ల లక్డారం గ్రామ పెద్ద చెరువు కట్టకు ముప్పు నిజమేనని రాష్ట్ర మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు. మంగళవారం లక్డారం గ్రామంలో మైన్స్ ఏర్పాటు సంబంధిత స్థలాన్ని పరిశీలించిన రామకృష్ణ మాట్లాడుతూ స్థానిక.రెవెన్యూ అధికారులు ఇచ్చిన నివేదిక ప్రకారమే తమ శాఖ మైనింగ్ నిమిత్తం అనుమతులు ఇస్తుందని తెలిపారు. ఇక్కడ స్థానిక రెవెన్యూ అధికారులు ఇచ్చిన నివేదిక తప్పుల తడకగా ఉందన్నారు. ఇక్కడ తాము పరిశీలించిన విషయాలన్నీ సంబంధిత శాఖలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు, గ్రామస్తులకు నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ పరిశీలనలో ఆయనతోపాటు సంగారెడ్డి జిల్లా మైనింగ్ ఈడి మధు కుమార్,ఆర్ఐ సైదులు, పటాన్‌చెరు సర్వేయర్‌పాల్గొన్నారు.

కోట్లు విలువ చేసే భూములు మాయం

- ఇష్టారాజ్యంగా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారుల తీరు
- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన కాటా శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-అమీన్‌పూర్

అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారుల అండదండలతో ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ అమీన్‌పూర్ మున్సిపాల్టీలో విలువైన భూములను మాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై స్థానిక తహసీల్దార్ దశరథ్‌కు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి వినతిపత్రం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాటా శ్రీనివాస్ గౌడ్ మాటాడుతూ.. అర్బన్ రైస్ అనే సంస్థ మొత్తంగా 29 ఎకరాలు కొనుగోలు చేయగా.. అందులో 12 ఎకరాల ఎఫ్టీఎల్ ఉందని అధికారులు వెల్లడించారన్నారు. ఆ విధంగా నిర్మించిన కట్టడాల్లో అధికారులు కూల్చివేతలు చేశారన్నారు. లక్షల కోట్లు ఖరీదైన భూముల్లో ఎఫ్‌టిఎల్ పరిధి గుర్తించిన ఇరిగేషన్ అధికారులు తాము ఫిర్యాదు చేసిన మేరకు చర్యలు తీసుకోకపోగా దళారులకు కొమ్ము కాస్తున్నరని ఆరోపించారు. ఈ భూములపై ఇప్పటికే కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఇష్ట రాజ్యాంగ ప్రజాప్రతినిధులు, అధికారులతో కుమ్మక్కై కోట్ల రూపాయల విలువైన భూములను దళారులకు అప్పజెప్పడం సరైనది కాదన్నారు. మున్సిపల్‌లోని



1056 సర్వే నెంబర్లో భారీ ఎత్తున భూస్కాములు జరగుతున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు. దాదాపు ఈ సర్వే నెంబర్ ఆనుకొని ఉన్న లేఅవుట్లో రూ.40 కోట్లు స్వాహా చేశారని మండిపడ్డారు. దీనిపై ప్రభుత్వ చర్యలు శూన్యమన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాల వెనుక పటాన్చెరువు ఎమ్మెల్యే పాత్ర ఉందని ఆరోపించారు. ఇప్పటికే దాదాపు 10 సర్వేనెంబర్లలో జరుగుతున్న అక్రమాలపై కోర్టుల్లో పిటిషన్లు వేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్య క్షురాలు కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కౌన్సిలర్లు లావణ్య శశిధర్ రెడ్డి, మున్నా, రవీందర్, మన్నే రవీందర్, రవి గౌడ్, సత్య నారాయణ, మహేష్, విజయ్, రమేష్, మహిపాల్ రెడ్డి, శంకర్, సిద్ధు, బిక్షపతి, మల్లేష్, లక్ష్మణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చిన్నాముబారక్‌పూర్, మీర్ఖాన్‌పేట్‌లో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని చిన్నముబారక్‌పూర్ గ్రామంలో ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, కల్హేర్ మండలంలోని మీర్ఖాన్‌పేట్ గ్రామంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డిలు బుధవారం రిబ్బెన కట్ చేసి కంటివెలుగు రెండో విడత శిబిరాలను వేర్వేరుగా ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్ష నిర్వహించే విధానాన్ని పరిశీలించి.. మొదట కంటి పరీక్షలు చేయించుకన్నారు. తర్వాత కంటి పరీక్షలు నిర్వహించిన కండ్ల అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రవేశపెట్టిన పథకాలు మరే ఏ రాష్ట్రంలో లేవని.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అంధత్వ నిర్మూలన కోసం కంటివెలుగును ప్రారంభించిందన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు అలీ, సర్పంచులు నీరుడి భాగ్యలక్ష్మి రవి, స్వప్న మధు, ఉప సర్పంచ్ శివరాంపల్లి లక్ష్మీ భూమయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎన్.యాకోబ్, మండల వైద్యాధికారులు డాక్టర్ విజయ్, స్టాలిన్ జోన, అనిల్ రెడ్డి, క్యాంపు మెడికల్ ఆఫీసర్లు అరవింద్, పవన్ కళ్యాణ్, పంచాయతీ కార్యదర్శిలు రాకేష్, అనిల్ కుమార్, పీహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్లు మాణిక్యం, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు జిఎంఆర్ యువసేన ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఐడిపి బస్తీకి చెందిన కృష్ణ అనే యువకుడు ప్రమాదవశాత్తు మంగళవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న జిఎంఆర్ యువసేన సభ్యులు సందీప్.. మృతుడి తండ్రి చెన్నారావును పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి, జిమ్మెర్ యువసేన సభ్యుడు సందీప్‌కి, దిననాథ్‌కి, ప్రవీణ్ రెడ్డికు బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నవీన్ రెడ్డి, శ్రీకాంత్, యాదగిరి, మని, బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. హద్నూర్ పరీక్ష సెంటర్‌లో 131, మెటల్‌కుంట 116, న్యాల్‌కల్ 146 మంది పరీక్షలు రాశారన్నారు. హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతతో చేప ట్టారు. సిట్టింగ్ స్క్వాడ్ తహ సిల్దార్ అంటోనీ, వెంకట్‌రెడ్డి, పకడ్బందీగా పరీక్షలు జరిగేలా పర్య వేక్షించారు. కాగా 1 నుంచి 9 తరగతి విద్యార్థుల కు నేటినుంచి వార్షిక పరీక్షలు జరుగుతాయన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

అగ్నిమాపక వారోత్సవాలు పురస్కరించుకొని మంగళవారం సెయింట్ డాన్స్ స్కూల్లో విద్యార్థులకు అగ్నిమాపక కేంద్ర అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను జిల్లా అధికారులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది స్వామి రాజేందర్ సాయి కిరణ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వండి



నవతెలంగాణ-టేక్మాల్

అభివృద్ధి పనులకు నిధు లు మంజూరు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ హేమ లత శేఖర్ గౌడ్‌ను కోరారు. మంగళవారం చల్లపల్లి సర్పంచ్ గోపాల్ వార్డ్ మెంబర్లు కలిసి మెదక్‌లో ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామానికి సంబంధించి అభివృద్ధి పనులకు, అంతర్గత రోడ్ల నిర్మాణం, మురికి కాల్వల నిర్మాణం, గ్రామ కూడలి నుంచి పిడబ్ల్యు రోడ్డు వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. మంచినీటి అవసరాల కోసం ట్యాంకు నిర్మాణాన్ని నిధులు మంజూరు చేయాలని ఆమెను కోరారు. సానుకూలంగా స్పందించిన మెదక్ జిల్లా చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ 15వ తేదీన గ్రామాన్ని సందర్శించి ఎక్కడెక్కడ ఏమి అవసరాలు ఉన్నాయో గుర్తించి నిధులు మంజూరు చేస్తామని హామీలు ఇచ్చారు.

రంజాన్ సందర్భంగా తోఫాల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట రాంపూర్ నిజాంపేట గ్రామాలలో రంజాన్ తోఫాలను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని పండుగలను సమానత్వంతో గౌరవిస్తున్నారని, హిందువులకు బతుకమ్మ చీరలు, నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ, ముస్లింలకు తోఫాలను పంపిణీ చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి , రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటి నాగరాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మావురం రాజు , పిఎసిఎస్ డైరెక్టర్లు అబ్దుల్, స్వామి గౌడ్, నూర్ భాషా అధ్యక్షుడు అబ్దుల్ పాషా, వార్డ్ మెంబర్ తిర్మల్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ పున్న వెంకటస్వామి, బీఆర్ ఎస్ నాయకులు లక్ష్మీనరసింలు, లచ్చపేట రాములు గౌడ్, మహమ్మద్ ముస్తఫా, నాయిని మహేష్, అబ్దుల్ రబ్బు, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ

దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-మెదక్ డెస్క్ : పేదవాడు కార్పొరేట్ వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ యెనని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం అనంతసా గర్ గ్రామంలో మంగళవారం హాత్ సే హాత్ జూడో యాత్రలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధి గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో పేదవాడు వైద్యం చేసుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చిందన్నారు. అలాగే 104, 108 అంబులెన్స్‌లను తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో లక్ష రూపాయ లు రైతులకు రుణ మాఫీ చేస్తే, తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం లో విఫలమైందన్నారు. గ్యాస్ ధర కాంగ్రెస్ పాలనలో రూ, 500 ఉంటే, బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రూ, 1200 లకు ధర పెంచారన్నారు. అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీతోనేనని, 9 సంవత్సరాల కాలంలో ఏమాత్రం అభివృద్ధి చెందలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, కౌలు రైతులకు 15వేల రూపాయలు, ఇంట్లో ఎంతమంది వృద్ధులు ఉంటే అన్ని పింఛన్లు ఇస్తామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించి దుబ్బాక నియోజకవర్గాన్ని తన తండ్రి ముత్యం రెడ్డి అడుగుజాడల్లోనే నడు స్తానని, అదే రకంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కాశ బోయిన శ్రీనివాస్, పుర్ర ఆగం, కొండి శ్రీనివాస్, రమేష్, మాసాయిపేట శ్రీనివాస్, శంకరయ్య, రాజు, అంబాటి ఎల్లయ్య, గొల్ల బాలయ్య, అన్నం ఆంజనేయులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



నవ తెలంగాణ-సిద్దిపేట

మహాత్మ జ్యోతిభాపూలే 197 జయంతోత్సవాలలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని మోడ్రన్ బస్టాండ్ వద్ద మహాత్మ జ్యోతిభాపూలే విగ్రహానికి జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ పూలమాల వేసి నివాళులర్పించారు. మునిసి పల్ చైర్ పర్సన్ కడవెర్గు మంజుల రాజనర్సు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

సమాన హక్కుల కోసం పోరాడిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉపాధ్యాయ భవన్‌లో సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి సామాజిక విద్యాభివృద్ధికి, హక్కుల కోసం పోరాడారని, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సి.హెచ్ విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జహీర్ మోహియొద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎ.సత్యనారాయణ, యస్.నరేందర్, జిల్లా కార్యదర్శి జి. శివాజీ, జిల్లా నాయకులు జి.సుధాకర్ రెడ్డి, ఎ.రాంచంద్రం, కె.యాదగిరి, బి.నరేష్, శివరాజం, యండి సలీం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

జ్యోతిరావు పులే జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద మహాత్మా జ్యోతిరావు పులే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



నాయకులు దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, సూర్య వర్మ, ఆత్తు ఇమామ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, పీసీసీ నాయకులు గంప మహేందర్, దాస అంజయ్య, కలిముద్దీన్, షాబుద్దీన్, గ్యాదారి మధు, అజ్జు యాదవ్, ముస్తాక్ మున్నా, స్వప్న, వెంకట్ , సీతబాలు, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

డీబీఎఫ్ ఆధ్వర్యంలో...

తొలి సామాజిక విప్లవ దార్శనికుడు పూలే అని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో పులే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, జిల్లా అధ్యక్షుడు బి.వినయ్ కుమార్,ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్, యండిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పి.కిరణ్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మనువాద గులాంగిరీపై పోరాడిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్ అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంజిత్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో.

కుల నిర్మూలన కోసం పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బక్కిల్లి బాలకిషన్, కర్రోల్ల నవీన్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్, రవీందర్, చరణ్, రంజిత్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

జ్యోతిరావుపూలే ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్





అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మార్కెట్‌లోని పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సెక్రటరీ జాన్ వెస్లీ, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, నరేష్, హైమద్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాలు గజ్వేల్ పట్టణంలో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్యూరి రాములు, బండారు దేవేందర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి ఎంతోమంది చరిత్ర పురుషులకు స్ఫూర్తి ప్రదాత అయిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం దళిత నాయకులు కౌన్సిలర్ బొగ్గుల చందు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లారం ఎల్లయ్య, మన్నె కృష్ణ, సత్యనారాయణ, నర్సింలు, బైరం శివకుమార్. ఎల్లయ్య, మైస స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథులుగా మైనంపల్లి రోహిత్ రావు ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైన పండుగని, అల్లా వారిని చల్లగా చూడాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానన్నారు. గతంలో మా నాన్నగారైన మైనంపల్లి హనుమంతరావు మెదక్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మెదక్ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. అదే మాదిరిగా తాను కూడా మెదక్ నియోజకవర్గం నుంచి ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నానన్నారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా మెదక్ నియోజకవర్గంలో అనేక సేవలను అందిస్తున్నానని మెదక్ టౌన్ లో పాఠశాల బాగా లేనందున రూ.60 లక్షల రూపాయలతో బాగు చేస్తున్నానని పేర్కొన్నారు. తనను మెదక్ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నట్లయితే ఎల్లవేళలా మీకు విధేయుడుగా పని చేస్తాననన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో ఏసీతో కూడిన బస్సు షెల్టర్ అతి త్వరలోనే నిర్మిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్, జాల శ్రీకాంత్ పంజా శ్రీనివాస్, చల్ మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి ,రాంపూర్ లక్ష్మణ్ గౌడ్, రజాక్ పల్లి నాగరాజు, నార్లాపూర్ ఉపసర్పంచ్ సంజీవ్ , నీలం తిరుపతి ముస్లిం



సోదరులు తలహా, జనాబ్ , ఎండి అస్గర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కేసీఆర్ కృషి



నవతెలంగాణ-గజ్వేల్

మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఐదో వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేష్ యాదవ్ అన్నారు. మంగళవారం ముట్రాజ్ పల్లిలో వార్డు కార్యాలయంలో షాది ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టే ప్రతి పథకానికి మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఐదో వార్డ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. వచ్చే ఎన్నికల్లో సైతం తెలంగాణ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని ఆమె కోరారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు పూర్తి

- ఎంఈఓ ప్రభుదాస్

నవతెలంగాణ-దుబ్బాక

టెన్త్ పరీక్షలు సజావుగా కొనసాగాయని, మంగళవారంతో ప్రధాన పరీక్షలన్నీ పూర్తయినట్లు మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ వెల్లడించారు. పురపాలిక కేంద్రంలోని జిహెచ్ఎస్ (కేసీఆర్ స్కూల్), జెడ్పీహెచ్ఎస్ (గర్ల్స్), పురపాలక పరిధిలోని లచ్చపేట వార్డులో గల జడ్పీహెచ్ఎస్,టి ఎస్ మోడల్ స్కూల్లలో ఏర్పాటు చేసిన 4 పరీక్ష కేంద్రాల్లో మంగళవారం జరిగిన "సాంఘిక శాస్త్రం" పరీక్షకు 774 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారని తెలిపారు. సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించిన ఎమ్మార్వో ఎంపీడీవో, మున్సిపల్ శాఖ, పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఇన్విజిలేటర్లు, ఎం.ఆర్.సి కార్యాలయ సిబ్బంది, సిఆర్పిలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులకు ఎంఈఓ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జన చైతన్య బైక్ యాత్ర



నవతెలంగాణ-మెదక్ రూరల్

జన చైతన్య బైక్ యాత్ర ఈ నెల 10వ తేదీన భద్రాచలం నుంచి తెలంగాణ ఉద్యమకారులు తిప్పన్న సిద్దుల సమక్షంలో పెద్ద ఎత్తున ప్రారంభమైంది. మంగళవారం మెదక్ మండల పరిధిలోని మంబోజి పల్లికి చేరుకున్న సందర్భంబగా మహిళలు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రైతుబిడ్డ తెలంగాణ ఉద్యమాకారులు గ్రామీణ వైద్యుల ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత తుతిక ప్రకాష్ మాట్లాడుతూ ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలన్నారు మోడీ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ నేతలు మహిళ నేతల అక్రమ కేసులను ఖండిస్తూ, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో సైకిల్ పై డేంజర్ జోన్ అడవి ప్రాంతాల గుండా మైదాన ప్రాంతాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా ద్వారా సైకిల్ యాత్ర ద్వారా ప్రజలకు మనోధైర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ యాత్ర పది జిల్లాల్లో వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ములుగు భద్రాది కొత్తగూడెం ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లా జగిత్యాల మెదక్ సిద్దిపేట సిరిసిల్ల కామారెడ్డి జిల్లాలకు చేరుకుంటుందని తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో 115 అసెంబ్లీ స్థానాలు సాధిస్తాం

సంక్షేమ పథకాల పితామహుడు కేసీఆర్
మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 115 అసెంబ్లీ స్థానాలు సాధించి మూడవసారి అధికారంలోకి వస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి సంబంధించిన దాదాపు 75 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, పాలకవర్గం ఆధ్వరంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారాన్ని తామే దక్కించుకుంటామన్నారు. కాంగ్రెస్ బీజేపీలు పగటి కలలు కంటున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. మహిళలు తెలంగాణ ప్రభుత్వం వైపే ఉన్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నంతకాలం గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండి ముఖ్యమంత్రిగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ జక్కిద్దీన్, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, హజ్ కమిటీ మెంబెర్ జాఫర్ ఖాన్, తహసీల్దార్ బాలరాజు, కౌన్సిలర్స్ ఉప్పుల మెట్టయ్య వంటేరు గోపాల్ రెడ్డి, బొగ్గుల చందు, రహీమ్, బబ్బూరి రజిత గౌడ్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, శీర్ల శ్యామల మల్లేష్ యాదవ్, అతేల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, గంగిశెట్టి రాజు, బి.ఆర్.ఎస్.సీనియర్ నాయకులు తలకొక్కుల దుర్గ ప్రసాద్, పంబాల శివ కుమార్, దుంబాల కిషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ రూబెన్, ప్రవీణ్, నాయకులు, లబ్ధిదారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి బెక్కల్ గ్రామాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బిఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైరాన్ పల్లి గ్రామానికి చెందిన సంజీవ్ యాదవ్ బెక్కల్ గ్రామానికి చెందిన గుండె సునీల్‌లు అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని తమను సంప్రదించడంతో మంత్రి హరీశ్‌రావు చొరవతో సంజీవ్ యాదవ్‌కు రూ.25 వేలు, గుండె సునీల్‌కు రూ.37,500 సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేయడంతో లబ్ధిదారులకు చెక్కులను అందించినట్లు ఆయన తెలిపారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నందన బోయిన నర్సింలు బెక్కల్ దేవస్థానం డైరెక్టర్ గొట్టేపర్తి వెంకటయ్య మహమ్మద్ అలీ జగ్గం నర్సింలు రామస్వామి పొన్నం రాజు ఉదయ్ గుండె బాబు ఎర్ర రాజయ్య ఎర్ర కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

కొండపోచమ్మ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్

నవ తెలంగాణ-గజ్వేల్



దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని జగదేవ్పూర్ మండలం కొండపోచమ్మ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం అనంతరావు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసే దుర్గామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రూ.11,116లను సర్పంచ్ మహేందర్ యాదవ్ కు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరపల్లి గ్రామంలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్టకు సహకారం అందించినట్లు ఆయన తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు సహకారం అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ యాదవ్, కొండపోచమ్మ డైరెక్టర్ రామస్వామి, మాజీ సర్పంచ్లు యాదయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టుకు ఢీ కొట్టిన కారు..

ప్రమాదంలో యువ డాక్టర్ అక్కడికక్కడే మృతి

నవతెలంగాణ-మెదక్ డెస్క్







కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన కొండపాక మండల కేంద్ర పరిధిలో చోటు చేసుకుంది. కొండపాక శివారులోని గాయత్రి టెంపుల్ సమీపంలో రాజీవ్ రహదారిపై అదుపు తప్పిన కారు కల్వర్టును ఢీకొట్టి రోడ్డు కిందికి దూసుకుపోవడంతో కారు నడుపుతున్న హౌస్ సర్జన్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ బాచుపల్లి శిల్ప బృందావనంకు చెందిన నూతక్కి నిఖిల్ (23)అనే యువకుడు కరీంనగర్ లోని చెలిమెడ ఆనందరావు మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్‌గా పనిచేస్తున్నాడు. నిఖిల్ హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లేందుకు మంగళవారం తెల్లవారుజామున బయలుదేరి వెళ్తున్న క్రమంలో కొండపాక శివారులోని గాయత్రి టెంపుల్ సమీపంలో రాజీవ్ రహదారిపై కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. రోడ్డు కిందికి దూసుకు వెళ్ళింది. దాంతో కారు నడుపుతున్న నిఖిల్ తలకు, రెండు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. ఎడమ చేయి విరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

తెలంగాణలో అభివృద్ధి అద్భుతం






అటవీ ప్రాణతాన్ని సందర్శించిన మహారాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వర్గల్ మండలం సింగాయపల్లి గ్రామ పరిధిలోని అటవీ ప్రాంత అభివృద్ధిని మహారాష్ట్రకి చెందిన నాయకులు, రైతులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగానే దేశ వ్యాప్తంగా అభివృద్ధి జరగాలని, ఇలాంటి అభివృద్ధి కేసీఆర్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. అటవీ ప్రాంతం సందర్శన తరువాత గ్రామంలోని కంటి వెలుగు కార్యమాన్ని పరిశీలించారు. గజ్వెల్ నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనులను గురించి ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మహారాష్ట్ర నాయకులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాలిగామ లత, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, ఫ్యాక్స్ చైర్మెన్ ఇర్రి రామక్రిష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత, ఉప సర్పంచ్ పోచమ్మ, వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, సుజాత, కళావతి పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి మహారాష్ట్రలో జరగాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తాము స్వాగతిస్తున్నామని మహారాష్ట్ర రైతు సంఘం బృందానికి నాయకత్వం వహించిన ప్రదీప్ సోయిష్, సోలిడ్ దాలి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్, కోమటి బండ లో ఉన్న మిషన్ భగీరథ ప్లాంట్, సంగాపూర్ వద్ద ఉన్న అర్బన్ పార్కును, అభివృద్ధి పనులు చూసి మహారాష్ట్ర బృందం ప్రశంసించారు. ఎఫ్‌డీసీ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఇక్కడి అభివృద్ధిని రైతులకు వివరించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మిషన్ భగీరథ ప్రత్యేకతలను చెప్పారు. దేశానికి కేసీఆర్ అవసరమున్నద న్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ నేతృత్వంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆమార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఆత్మకమిటి చైర్మన్ ఊడేం కృష్ణా రెడ్డి,సెక్రెటరీ జాన్వెస్లీ, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి,టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, డైరెక్టర్లు ఎల్లయ్య, మతిన్, రూబెన్, ప్రవీణ్, సూపర్వైజర్ మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, నరేష్, అహ్మద్, శేఖర్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాములను సందర్శించిన మహారాష్ట్ర రైతులు

నవతెలంగాణ-నంగునూరు

కాళేశ్వరం జలాలు మారు మూల గ్రామీణ ప్రాంతాలకు సాగు నీరు అందుతుందని మహారాష్ట్ర రైతు సంఘాల నాయకులు కితాబిచ్చారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపూర్ పెద్దవాగుపై మండుటెండలో మత్తడి దుకుతున్న చెక్ డ్యాములను మహారాష్ట్ర రైతులు సందర్శించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి వాగు పరిసరాల్లో నిర్మించిన చెక్ డ్యాం ల వివరాలు వెల్లడించారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అత్యధికంగా వరి సాగు చేస్తున్న రాష్ట్రము తెలంగాణ అని చెప్పారు. దేశం మొత్తంలో 97 లక్షల వరి సాగు చేస్తే 56 లక్షల ఎకరాలు ఒక తెలంగాలోనే రైతులు పండిస్తున్నారని తెలిపారు. తర్వాత స్థానంలో ఇప్పుడు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నట్టు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అతిపెద్ద ప్రాజెక్టు మల్లన్న సాగరని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా 4, 5 దేశాల నుంచి నీటిని ఎత్తిపోతల కోసం పంపులను తెప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మహారాష్ట్ర బృందం రైతులు,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు చౌడుచెర్ల జయాపాల్ రెడ్డి, సంగు పురేందర్, కరెడ్ల లక్ష్మారెడ్డి,రాజిరెడ్డి,సతీష్ గౌడ్, రాంరెడ్డి పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ సందర్శించిన మహారాష్ట్ర రైతులు

నవతెలంగాణ-తొగుట

తక్కువ సమయంలో పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించడం చాలా గొప్ప విషయమని మహారాష్ట్ర రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మల్లన్నసాగర్ ప్రాజెక్టును వారు సందర్శించారు. 20 మంది రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు మల్లన్నసాగర్ నిర్మాణం నీటి లభ్యత గురించి ఈఎన్సి హరేరాం వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి లిఫ్ట్ ద్వారా గోదావరి నదిపై మెడిగడ్డ వద్ద 10 పంపు హౌస్‌లను నిర్మాణం చేశామని తెలిపారు. ఇక్కడ నుండి యాదగిరి, భువనగిరి, నల్లగొండ కెనాల్, టన్నేల్ వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో 240 టిఎం సి నీటిని ప్రతిరోజు ప్రాజెక్టులను నింపుతూ రోటెడ్ పద్ధతి ద్వారా అన్ని గ్రామాలకు అందిస్తామని తెలి పారు.వర్షాకాలంలోనే చాలా వరకు 147 టిఎంసీ ఎక్కువగా నిలువ చేసుకొనేందుకు అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం గోదావరి నీటి మట్టానికి 500 నుండి 600 మీటర్ల ఎత్తులో ప్రాణ హిత నీటి మట్టాని 100 మీటర్ల ఉంటుందన్నారు. రైతు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ భారత దేశంలో ఇంత పెద్ద ప్రాజెక్టు తక్కువ టైంలో పూర్తి చేయడం తెలంగాణ ప్రభుత్వం గొప్పతనం అన్నా రు.రాష్ట్ర రైతులు చేసుకున్న గొప్ప పుణ్యాం అని అభివర్ణించారు."హాఉ చెకిత్ హెూ గయ ఇతన బడా ప్రాజెక్టు కో దేఖ కె" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ప్రాజెక్టు ఈఈ సాయి బాబా,డిఈఈ శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్బిఎల్ పరిశ్రమంలో నిధి సేకరణ

నవ తెలంగాణ-గజ్వేల్

సామాజిక ఉద్యమ నిధిని కార్మికుల నుండి సేకరించినట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి తెలిపారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఉన్న ఆర్బిఎల్ పరిశ్రమలో నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి సీ ఐ టీ యూ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి కృష్ణ రంగారెడ్డి వెంకట్రావు ఐలయ్య ఎల్లం, కుతుబుద్దీన్ యాదగిరి గిరిధర్ రావు లింగం మహేందర్ రెడ్డి రాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఫోరం జిల్లా కన్వీనర్ అశోక్‌కు సన్మానం



నవ తెలంగాణ- గజ్వేల్

సిద్దిపేట జిల్లా ఎంపీటీసీల ఫోరం కన్వీనర్‌గా ఇటీవల నియామకమైన అరిగే అశోక్ కుమార్‌ను మంగళవారం గ్రామస్తులు, యువకులు ఘనంగా సన్మానించారు. గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ మాల సంఘం ఆధ్వర్యంలో అశోక్ కుమార్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూమయ్య, అంబేడ్కర్ సంఘం నాయకులు వేణు గోపాల్, నవీన్, నర్సింలు, హరిబాబు, బిక్షపతి, వెంకటయ్య శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద మంగళవారం 268 వ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వ ర్యంలో అల్పాహారం పంపిణీ దాదా పు నూట యాభై మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు సయ్యద్ మతీన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద రోగులకు వారి బంధువులకు అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుం దన్నారు. మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ స భ్యుల సహకారంతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎల్లం రాజు,శ్రీనివాస్, గుడాల శేఖర్ గుప్తా,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు అంబేద్కర్ పుస్తకావిష్కరణ



నవతెలంగాణ- చేర్యాల

భారత రాజ్యాంగ రచన, విద్యావేత్తగా, సమ భావన, ముందు చూపు, ప్రతిభ లోను బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ఎవరూ అందుకొలేరని సర్పంచ్ ఏనుగుల దుర్గయ్య, ప్రధానోపాధ్యాయుడు కె ఎల్ ఎన్ రెడ్డి అన్నారు. చేర్యాల మండలం వేచరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు, కవి, రచయిత మంగళగిరి రామచంద్ర మూర్తి సంపాదకీయం లో విద్యార్థులు రాసిన అందరివాడు అంబేద్కర్ పుస్తకాన్ని మంగళవారం పాఠశాలలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్‌గా బెజగం ఆత్మ రాములు



నవ తెలంగాణ - సిద్దిపేట

అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ గా సిద్దిపేట కు చెందిన బెజగం ఆత్మ రాములు నియమితులయ్యారు. అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సిద్దిపేట జిల్లా నుండి ఈ 2023-24 సంవత్సరంగాను ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ గా నాలుగవసారి నియమకం అయ్యారు. అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పంకజ్ శ్రీవత్సవ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు ఆత్మ రాములు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఫాస్ట్ గవర్నర్లు పెద్ది వైకుంఠం, కూర అంతయ్య, బి రాజేశ్వర్ రెడ్డి ,ఆర్ రాజమల్లయ్య గౌడ్, మోర అంజయ్య, జిల్లా ప్రస్తుత గవర్నర్ సోమవనజ అభినందనలు తెలిపారు.

పది పరీక్షలు ప్రశాంతం



నవ తెలంగాణ- దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలంలోని పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాధికారి బండి నరసవ్వ తెలిపారు. మండలంలోని రెండు పరీక్ష కేంద్రాల లో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల దౌల్తాబాద్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల లింగరాజు పల్లి రెండు సెంటర్లో మొత్తం 456 మంది విద్యార్థులు పరీక్షలు విజయవంతంగా రాశారు.వంద శాతం హాజరు నమోదు పట్ల హర్షనీయం వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛిత సంఘటనలు జరుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలియజేశారు.

తాడూరులో ఉచిత హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని తాడూరు గ్రామంలో మంగళవారం సర్పంచ్ నర్ర ప్రేమల- మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్వీఎం ఆసుపత్రి వైద్యులు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపు లో పాల్గొన్న వారికి వైద్యం చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది పాల్గొన్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు.

వికలాంగులకు బస్‌పాస్‌ల అందజేత



నవతెలంగాణ- ప్రజ్ఞాపూర్

ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ సంస్థ అన్ని విధాల మౌలిక సదుపాయాలు సమకూరుస్తుందని గద్వాల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో డిఎం బి. సురేఖ అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో వికలాంగులకు బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో 17 మందికి వికలాంగులకు బస్ పాస్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లోని వికలాంగులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని బస్ పాస్లు పొందాలన్నారు. అంతేకాకుండా రామారం, అంకిరెడ్డిపల్లి గ్రామంలో కలాంగులకు 40 వరకు ఉచిత బస్ పాస్ లను అందజేయడం జరింగిందన్నారు. కార్యక్రమం లో డిపో సిబ్బంది బి. స్వాతి, పిస్. రాణి, ఎస్టీఐ.నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

మంత్రికి ఆహ్వానం పలికిన గజ్వేల్ నాయకులు



నవతెలంగాణ- ప్రజ్ఞాపూర్

గజ్వేల్‌లో అల్మాదత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా పేదలకు నిత్యవసర సరుకులు, చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రావాలని మంగళవారం ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావుకు మంగళవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. టీవైఆర్ ఫంక్షన్ హాల్ లో అల్మదత్ ఫౌండేషన్ పేద ప్రజలకు నిత్యవసర సరుకులు ప్రతి నెల అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అజర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి, ముక్తార్, నవాజ్ తదితరులు ఉన్నారు.

రెవెన్యూ అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధుల ఆగ్రహం



నవ తెలంగాణ-దౌల్తాబాద్

రెవెన్యూ అధికారుల పనితీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ గంగాదారి సంధ్య అధ్యక్షతన మంగళవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉదయం 11.15 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 12.15 గంటలకు సమావేశం ప్రారంభమైంది. ముందుగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశం ప్రారంభం కాగానే వ్యవసాయ శాఖ అధికారి మెట్టు ప్రవీణ్ కుమార్ రబీలో రైతుబంధు, రైతు బీమా అమలు తీరును వివరించారు. దొమ్మాటలో 3.05 గుంటల వక్ఫ్‌బోర్డు భూమిని అన్యాక్రాంతం చేస్తున్నా పట్టించుకునే వారే లేరని మండల కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ సభలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉప్పరపల్లి పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభల సమాచారాన్ని ఇవ్వడం లేదని వైస్ఎంపీపీ అల్లిశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, ఎంపిడిఓ రాజేష్ కుమార్, జిల్లా కోఆప్షన్ రహీమోద్దిన్, పీఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,ఎంపీవో గఫూర్ ఖాద్రి, వైస్ ఎంపిపి అల్లి శేఖర్ రెడ్డి ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పూజిత ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్ పలు గ్రామాల సర్పంచులు యాదగిరి, కేత కనకరాజు, జనార్ధన్ బండి రాజు పంచమి స్వామి, ఎంపీటీసీలు లక్ష్మి నవీన్ కుమార్, మల్లేశం, డాక్టర్ నాగరాజు ఐ సి డి సి అధికారి అనురాధ ఐకెపి బాలరాజ్ పాల్గొన్నారు.